అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
బుధవారం 16 ఆగస్టు 2023

క్రీడలతో నూతనోత్తేజం : ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

కాగజ్‌నగర్‌రూరల్ : క్రీడలతో యువతలో నూతనోత్తేజం నిండి మానసిక వికాసం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. మండలంలోని విలేజ్ నంబర్ 12లో స్వామి వివేకానంద స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫుట్‌బాల్ టోర్నమెంట్ మంగళవారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి ఈజ్‌గాం మార్కెట్ జట్టుకు రూ.41,000, ద్వితీయ బహుమతి విలేజ్ నంబర్ 1 జట్టుకు రూ.21,016, తృతీయ బహుమతి విలేజ్ నంబర్ 13 జట్టుకు రూ. 11,013 అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణరావు, నాయకులు అమిత్‌దాస్, రాకేష్ మిస్త్రీ, సపన్ మండల్, రతన్ మండల్, అమిత్ సర్కార్ పాల్గొన్నారు.



రక్తదానం చేసి ప్రాణ దాతలు కావాలి

సారంగాపూర్ : రక్తదానం చేసి ప్రాణ దాతలు కావాలని గ్రామ సర్పంచ్ సుచరిత రాజేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలో అడెల్లి గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా లయన్స్ యూత్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ మాధవ్‌రావుతో కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాకున్నార్ సతీష్, డా.సాయన్న మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఎలాంటి ఇబ్బందులుండవన్నారు. వారం రోజుల్లో తిరిగి రక్తం రికవరీ అవుతుందన్నారు. అడెల్లికి చెందిన 40 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడంతో వారిని అభినందించారు. కార్యక్రమంలో ఎఎంసి డైరెక్టర్ లక్ష్మీనారాయణ, అడెల్లి ఆలయ డైరెక్టర్ పురుషోత్తంరావు, పిల్లి నాగయ్య, లక్ష్మణ్, రాకేష్‌రావు, శేఖర్‌గౌడ్, భోజన్న, నరేష్ పలువురు యువకులు పాల్గొన్నారు.



అటవీ శాఖ అధికారికి ఉత్తమ ఉద్యోగి అవార్డు



నవతెలంగాణ - సిర్పూర్(టి)

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సిర్పూర్ అటవీ శాఖ అధికారి సీహెచ్ పూర్ణచందర్ కేవీఎస్ బాబు గోల్డ్ మెడల్ అవార్డును చీఫ్ వైల్డ్‌లైఫ్ వార్డెన్, సీఈఓ లోకేష్ జైస్వాల్ చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా అటవీ శాఖ సిబ్బంది, తోటి ఉద్యోగస్తులు శుభాకాంక్షలు తెలిపారు. ఇలాగే మరిన్ని ఉత్తమ సేవ అవార్డులు పొందాలని ఆకాంక్షించారు.

శ్రమ దోపిడీకి గురవుతున్న స్వీపర్లు



నవతెలంగాణ - హాజీపూర్

స్వాతంత్ర్యం వచ్చి ఏండ్లు గడుస్తున్నా స్వీపర్లకు కనీస వేతనం లేదనీ సీఐటీయు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలో జెడ్పీ హాల్ ముందు స్కూల్ స్వీపర్లు సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మంగళవారం రంజిత్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె స్వాతంత్ర దినోత్సవం రోజు కూడా కొనసాగుతోందన్నారు. 30 ఏండ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో స్వీపర్లుగా పని చేస్తునన వారికి కనీస వేతనం, ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యాలు లేవన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన వర్కర్ల కుటుంబాలకు రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, నారాయణ, గట్టయ్య, రమేష్, లక్ష్మి, రామన్న, దుర్గయ్య, రాజన్న పాల్గొన్నారు.

నాయక్‌పోడ్ సంఘ అభివృద్ధికి కృషి చేస్తా

నవతెలంగాణ-సారంగాపూర్

నాయక్‌పోడ్ సంఘ సభ్యులకు అందుబాటులో ఉండి అభివృద్ధికి కృషి చేస్తానని నూతన అధ్యక్షులు సంపెంగల గంగన్న అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని భీమన్న ఆలయం వద్ద మండల నాయక్‌పోడ్ సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు శంకర్ సమక్షంలో మండల నాయక్‌పోడ్ సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా సంపెంగల గంగన్న, ఉపాధ్యక్షులుగా పాకాల రాజు, నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా తోట మల్లేష్, సలహాదారులుగా ఎర్రం గంగన్న, ప్రచార కార్యదర్శిగా ధన్‌రాజ్, సభ్యులుగా లింగం, గంగన్న, రాజు ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులను శాలువాలు, పూలమాలలతో సన్మానించారు.

వృద్ధాశ్రమంలో పండ్లు, బ్రెడ్ ప్యాకెట్‌లు పంపిణీ

నవతెలంగాణ-నిర్మల్

స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని శారద వెల్ఫేర్ అసోసియేషన్ 2001-2002 బ్యాచ్ సరస్వతి శిశు మందిర్ బాగులవాడకు చెందిన విద్యార్థులు జిల్లా కేంద్రంలోని సాగర్‌కాలనీలో గల వృద్ధాశ్రమంలో పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. భవిష్యత్తులో అసోసియేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు ఆదుముళ్ల శ్రీనివాస్, సెక్రటరి ఒడ్నాల వేదప్రకాష్, సభ్యులు అడ్ప శ్యాం, మెంగ రాజ్‌కుమార్, సిలారి సతీష్, జుట్టు దినేష్, పవన్, రాజెష్, పురుషోత్తం, ఉమాకాంత్ పాల్గొన్నారు.

పోలీసులపై రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పోలీసులపై చేసిన వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలని జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షుడు విజయ శంకర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రానున్న కొద్ది రోజుల్లో తమ ప్రభుత్వం వస్తుందని, ఇప్పుడు తమకు వ్యతిరేకంగా పనిచేస్తున్న పోలీసుల గుడ్డలు ఊడదీసి కొడతామని రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు పోలీసుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుందని, దీన్ని వ్యక్తిగతంగా మాట్లాడడం సరైంది కాదన్నారు. వెంటనే తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజారక్షణలో అన్ని తామై పని చేస్తున్న పోలీసుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన విధానం కాదన్నారు.

జీవితంపై విరక్తి చెంది యువకుడి ఆత్మహత్య

కుభీర్: మండలంలో గోడపూర్ గ్రామానికి చెందిన జటలే యోగేష్ 22 అనే యువకుడు మంగళవారం ఆత్మహత్య చేసుకున్న సంఘటన కుభీర్ మండలంలోని గోడపూర్ గ్రామంలో చోటుచేసుకుంది.పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం యోగేష్ అనే యువకుడు గత నెల రోజులుగా మానసిక పరిస్థితి బాగులేకపోవడంతో పలు ఆస్పత్రిలు తిరిగిన న్యాయం కాకపోవడంతో సోమవారం సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అతని ఆచూకీ కోసం చుట్టూ ప్రక్కల వేతకగా యోగేష్ జీవితంపై విరక్తి చెంది మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో గ్రామ శివారు ప్రాంతంలో ఉన్న చెరువులో పడి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది.మృతుడి తండ్రి సోమజి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ షరీఫ్ తెలపరు.

కుటుంబ కలహాలతో గొర్రెల కాపరి ఆత్మహత్య

దండేపల్లి: లక్షెట్టిపేట మండలం అంకితపల్లి గ్రామానికి చెందిన గొర్రెల కాపరి ఘనవేణి గణేష్(25) గోదావరి నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ ప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం..ఆదివారం భార్యాభర్తల మధ్య చిన్న గొడవ జరిగింది. దీనికి మనస్తాపం చెందిన గణేష్ గూడెం గోదావరి నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని అన్న శ్రీశైలం ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కుంటలో మునిగి మహిళ మృతి

తాండూర్ : బారేపల్లి గ్రామానికి చెందిన గిరుగుల శారద(35) కుంటలో పడి మృతి చెందింది. ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం..శారదకు మానసిక పరిస్థితి బాగా లేకపోవడంతో కరీంనగర్‌ని ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతోంది. ఆదివారం ఉదయం 4గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లిన శారద కుంటలో శవమై కనిపించింది. మృతురాలి అక్క డోకే సుశీల, భర్త పోశయ్య ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

తాగుడుకు బానిసై యువకుడి ఆత్మహత్య

ఖానాపూర్ : మండలంలోని సుర్జాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల మేడమ్‌పెల్లి గ్రామానికి చెందిన బానావత్ వెంకటేష్(28) తాగుడుకు బానిసై సోమవారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య సునీత, కూతురు అక్షయ ఉన్నారు. మృతుడి సొంత గ్రామం కొమ్ముతండా. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రుక్మావర్ శంకర్ తెలిపారు.

సంఘటితంగా..ప్రగతిపథంలో..!

- ఆదిలాబాద్ జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి
- 12,222మందికి హక్కుపత్రాలు అందించాం
- ప్రభుత్వ విప్ గంప గోవర్దన్

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఆదిలాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో ప్రగతిపథంలో తీసుకెళ్లేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సంఘటితంగా పునరంకితమవుదామని ప్రభుత్వ విప్ గంప గోవర్దన్ అన్నారు. బంగారు తెలంగాణ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ మైదానంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.ఆయా శాఖల పరిధిలో ఉత్తమ సేవలందిస్తున్న అధికారులు, ఉద్యోగులకు ప్రశంషాపత్రాలు అందించారు. అక్కడ ఏర్పాటుచేసిన వివిధ శాఖల స్టాళ్లను పరిశీలించారు. వేడుకల సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలనుద్దేశించి మాట్లాడారు.

ఎందరో మహనీయుల త్యాగఫలంగానే స్వాతంత్ర్యం సిద్ధించిందని గుర్తుచేశారు. ప్రభుత్వం జిల్లాలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. ఈ ఏడాది కొత్తగా అటవీహక్కుపత్రాలు కలిగిన వారితో పాటు



పట్టాదారులకు రైతుబంధు కింద రూ.191కోట్లు అందించినట్లు పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా 10.51లక్షల క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేశామని, శనగ, మొక్కజొన్న, జొన్న పంటలను కొనుగోలు చేసినట్లు వివరించారు. రూ.1596కోట్లతో నిర్మిస్తున్న పెన్‌గంగా ప్రాజెక్టుకు ఇప్పటి వరకు రూ.953కోట్లు చేశామని ఈ ఏడాది చివరి నాటికి 20వేల ఎకరాలకు నీరందిస్తామని చెప్పారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీరందిస్తున్నామన్నారు. రెండో విడత గొర్రెల పంపిణీ కోసం 3597 గొర్రెలు పంపిణీకి సిద్ధంగా ఉండగా 138 పంపిణీ చేశామన్నారు. ఆదిలాబాద్ రిమ్స్, ఉట్నూర్ కమ్యూనిటీ ఆస్పత్రుల్లో ఇప్పటి వరకు 1030మందికి డయాలసిస్ చేసినట్లు చెప్పారు. జిల్లాలో 75,621మందికి రూ.1596కోట్ల ఆసరా పింఛన్లు అందిస్తున్నామని, ఆగస్టు నుంచి వికలాంగులకు రూ.4016చొప్పున అందజేస్తున్నామని చెప్పారు. గిరిజన సంక్షేమశాఖ ద్వారా జిల్లాలో 12,222మందికి పోడు భూములకు హక్కుపత్రాలు అందించినట్లు గుర్తుచేశారు. ధరణిలో పోర్టల్‌లో భాగంగా 21,829 భూములకు రిజిస్ట్రేషన్ చేసినట్లు చెప్పారు. కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ కింద 27,941 కుటుంబాలకు రూ.248.76కోట్ల చెక్కులను అందించినట్లు పేర్కొన్నారు.ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూమి కొనుగోలు పథకం కింద 1883 మంది నిరుపేద దళిత కుటుంబాలకు 4787 ఎకరాల భూమిని పంపిణీ చేసినట్లు చెప్పారు. పోలీసుశాఖ ద్వారా నేరాల నియంత్రణకు కృషిచేస్తున్నామని చెప్పారు. వీటితో పాటు మైనార్టీ, మహిళా,శిశుసంక్షేమం, వయోవృద్ధులు, వికలాంగుల, యువజన క్రీడా అభివృద్ధిశాఖ, జిల్లా పౌరసరఫరాలు, విద్యా, విద్యుత్, వైద్యం, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్, జిల్లా పరిషత్, అటవీ, పురపాలకం, పరిశ్రమలు తదితర శాఖల ద్వారా వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ అధ్యక్షుడు రాథోడ్ జనార్దన్, ఎమ్మెల్యే జోగు రామన్న, రాథోడ్ బాపురావు, జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ పీఎస్, జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు కుష్బూగుప్తా, శ్యామలదేవీ, ఆర్డీఓ స్రవంతి, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



బీఎస్‌పీ అంటే భయమెందుకు..?

- కేసీఆర్ మాయమాటలు నమ్మకండి
- బీఎస్‌పీ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



నవతెలంగాణ - కౌటాల

బీఎస్‌పీ అంటే భయమెందుకని బీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం కేసీఆర్ కుటుంబపాలన కొనసాగిస్తున్నారని, ఎదిరించిన వారిపై కేసులు పెడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అతని అనుచరుడికి అర్హత లేకున్నా ఉద్యోగం ఎలా ఇచ్చారని, అతనిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగజ్‌నగర్‌లో అసాంఘిక కార్యకలాపాలు అనేకంగా జరుగుతున్నాయని, పోలీసు యంత్రాంగానికి చెప్పినప్పటికీ ఎమ్మెల్యే అండదండలతో వాటిని పట్టించుకోవడం లేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ప్రభుత్వ భూములకు రక్షణ లేకుండా పోయిందని, అమరుల ప్రాణత్యాగాలను సైతం గుర్తించడం లేదని తెలిపారు. ఇప్పటివరకు డబుల్‌బెడ్‌రూంలను పూర్తి చేయలేదని, గృహలక్ష్మి పథకమని మరో మోసపూరిత పథకాన్ని తీసుకొచ్చారని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు సరిగా ఇవ్వడం లేదని, మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని విమర్శించారు. సిర్పూర్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో నిధులు దుర్వినియోగమయ్యాయని, వాటిపై డీఎల్‌పీఓ, డీపీఓకు ఫిర్యాదు చేస్తే ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని అన్నారు. ప్రాణహిత ప్రాజెక్టును కాళేశ్వరానికి తరలించి ఇప్పుడు గుండాయిపేట వార్ధా నదిపై వంతెన నిర్మాణం చేపడతామని మరో మోసపూరిత మాటలు చెబుతున్నారని పేర్కొన్నారు. వాగులపై వంతెనలు కట్టలేని ప్రభుత్వం వార్ధా నదిపై వంతెన నిర్మాణం ఎలా చేస్తారని ప్రశ్నించారు. సిర్పూర్ మండలంలోని కేశవపట్నం, భూపాలపట్నం గ్రామాల్లో గిరిజన రైతులకు సుమారుగా 40 మందికి పోడు పట్టాలు అందించారని, వారు వ్యవసాయానికి వెళ్తే ఫారెస్టు అధికారులు రానివ్వడం లేదని తెలిపారు. ఇలాంటి బోగస్ పట్టాలు అందజేసేది ఎందుకని ప్రశ్నించారు. సిర్పూర్ నుండి గూడెం వరకు వార్ధా, ప్రాణహిత నదిపై తొమ్మిది ఎత్తిపోతలుంటే వృథాగా మిగిలాయని, వాటికి కావాల్సిన బడ్జెట్ ప్రభుత్వం ఎందుకు విడుదల చేయడం లేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యే కోనప్ప ప్రజల అవసరాలను గాలికి వదిలేసి ఎన్నికల కోసమే పాకులాడుతున్నాడని పేర్కొన్నారు. సిర్పూర్ గడ్డపై గెలిచేది బీఎస్‌పీ అని ధీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట బీఎస్‌పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిడాం గణపతి, పలువురు నాయకులు ఉన్నారు.

రూ.700 కోట్ల లాభాల బోనస్ త్వరలో చెల్లింపు

నవతెలంగాణ-జైపూర్

సింగరేణి గని కార్మికులకు రూ.700 కోట్లు లాభాల బోనస్‌గా చెల్లించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సంస్థ సీఎండీ ఎన్ శ్రీధర్ తెలిపారు. 76వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కార్మికులను ఉద్దేశించి సింగరేణి భవన్ నుండి ప్రసంగించారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు కేవలం రూ.83కోట్లు లాభాల బోనస్‌గా చెల్లించిన సంస్థ తెలంగాణ ఏర్పాటు తర్వాత అద్భుతమైన ప్రగతి సాధిస్తూ ఈ ఏడాది కార్మికులకు లాభాల బోనస్‌గా రూ.700 కోట్లు చెల్లించబోతున్నట్లు తెలిపారు. గడిచిన 9 సంవత్సరాల్లో ఏ ప్రభుత్వ రంగ సంస్థ సాధించని టర్నోవర్‌తో పాటు అత్యధిక లాభాలు గడిస్తోందని పేర్కొన్నారు. 2013-14 సంవత్సరంలో కేవలం 419 కోట్లు లాభాలు ఆర్జించగా గతేడాది రూ.2,222 కోట్ల లాభాలు ఆర్జించినట్లు వెల్లడించారు. వచ్చే ఐదేండ్లలో కొత్తగా 12 గనులు, 100 మిలియన్ టన్నుల ఉత్పత్తితో రూ.50 వేల కోట్ల టర్నోవర సాధించే లక్ష్యంతో ముందుకుపోతున్నట్లు తెలిపారు.

నెంబర్-1 స్థానంలో సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్

సింగరేణి మనుగడను దృష్టిలో పెట్టుకుని



వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా సింగరేణి సంస్థ నెలకొల్పిన 1200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్లాంట్ దేశవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న ప్లాంట్లలో కెల్లా నెంబర్-1 స్థానంలో నిల్చిందని సీఎండీ పేర్కొన్నారు. ఇప్పుడున్న ఎస్టీపీపీ ప్రాంగణంలోనే మరో 800 మెగావాట్ల ప్లాంట్ కూడా త్వరలోనే ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం 300 మెగావాట్ల సోలార్ పవర్‌కు అదనంగా మరో 240 మెగావాట్ల సామర్థ్యం గల ప్లాంట్లను మరో ఏడాదిలోగా ఏర్పాటు చేసి మొత్తం 540 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు వెల్లడించారు. దీంతో సింగరేణి సంస్థ తన థర్మల్, సోలార్ ప్లాంట్ల ద్వారా 2,540 మెగావాట్ల విద్యుత్‌ను రాష్ట్ర అవసరాలకు అందించబోనున్నట్లు తెలిపారు. కొంత కాలంగా వివిధ ఏరియాల్లో జనరల్ మేనేజర్‌గా ప్రస్తుతం జీఎం కోఆర్డినేషన్‌గా సేవలందిస్తున్న జీఎం సురేష్‌తో పాటు లైజన్ అండ్ ప్రోటోకాల్ ఆఫీసర్ హరినాథ్, ఎస్‌సీడబ్ల్యుఏ ఉద్యోగుల నుండి డిప్యూటీ సూపరింటెండెంట్ కరుణశ్రీ, ఆఫీస్ అటెండెంట్ సాయిబాబను ఈ సందర్భంగా సీఎండీ సన్మానించారు.

కత్తులతో యువకుల హల్‌చల్

- ఇద్దరిపై కేసు నమోదు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఇద్దరు యువకులు కత్తులతో వీరంగం సృష్టించిన ఘటన జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగింది. పోలీస్‌స్టేషన్ వెనకాలే ఉన్న కోలిపుర కాలనీలో నడిరోడ్డుపై ఈ ఘటన జరగడం కలకలం రేపింది. వన్‌టౌన్ సీఐ సత్యనారాయణ వివరాల ప్రకారం..కోలిపురలో రోడ్డుపై ఉన్న ఐచర్ వాహనాన్ని తీయమని కాలానికి చెందిన బొడిగం రవికాంత్, సదరు యువకులను కోరారు. ఈ విషయమై ఇద్దరు యువకులు తీయమని బెదిరించారు. తాము గణేష్ విగ్రహం పెట్టుకుంటామని వాహనాన్ని తీయమని కోరారు. అయినప్పటికీ వినకపోవడతో మాట మాట పెరిగి గొడవకు దారితీసింది. దీంతో ఓ యువకుడు కత్తి తీసుకువచ్చి రవికాంత్, అతని స్నేహితులపైన దాడి చేయడానికి ప్రయత్నించారు. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి వెళ్లేలోపు ఇద్దరు యువకులు పరారయ్యారు. గాయాలైన వారిని రిమ్స్‌కు తరలించారు. రవికాంత్ ఫిర్యాదు మేరకు ఇద్దరు యువకులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు సీఐ తెలిపారు. మరోవైపు తమ కార్యకర్తలపై దాడిచేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలంటూ బీజేపీ నాయకులు ఆందోళనకు దిగారు. స్టేషన్ ఎదుట బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ మాట్లాడారు. జిల్లాలో రోజురోజుకూ హిందువులపై దాడులు పెరిగిపోతున్నాయన్నారు. బీఆర్ఎస్ హిందువులకు రక్షణ ఇవ్వలేకపోతోందన్నారు.

కుమురం భీం ప్రాజెక్టుకు మరమ్మతులు చేపట్టాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

గతేడాది వర్షాలకు పగులు తేలిన కుమురం భీం ప్రాజెక్టుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్ డిమాండ్ చేశారు. సంఘం నాయకులతో కలిసి ప్రాజెక్టు కట్టపై పగుళ్లు తేలిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం భారీ వర్షాలకు ప్రాజెక్ట్ కట్ట పగులు తేలిందన్నారు. అయినప్పటికీ అధికారులు మరమ్మతులపై దృష్టి సారించకపోవడం దారుణమన్నారు. ప్రాజెక్టు నీటిమట్టాన్ని కూడా అధికారులు తగ్గించారని, దీనివల్ల రైతులు రబి సీజన్‌లో నష్టపోవాల్సి వస్తుందన్నారు. ప్రాజెక్టుకు గండి పడితే కింద ఉన్న గ్రామాలు నీట మునిగే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు కట్టకు మరమ్మతులు చేసి రైతులకు, ప్రజలకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల జక్కయ్య, ప్రచార కార్యదర్శి మిట్ట తిరుపతి, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్ కుమార్, ఆసిఫాబాద్ డివిజన్ అధ్యక్షుడు బొట్టుపల్లి ప్రశాంత్, మండల అధ్యక్షలు సిరికొండ సాయి కష్ణ, నాయకులు సమి, ముజ్జు, మాలి సంఘం జిల్లా అధ్యక్షుడు నగోషే శంకర్ పటేల్ పాల్గొన్నారు.

ఉద్యమాన్ని ఉధృతం చేయాలి



నవతెలంగాణ-తలమడుగు

భరంపూర్ మండల ఏర్పాటు కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని మండల సాధన సమితి నాయకులు పేర్కొన్నారు. మంగళవారం భరంపూర్ రైతు వేదికలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు, మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి మండల ఏర్పాటు కోసం అనుకూలంగా ప్రభుత్వానికి లేఖలు పంపడం శుభసూచకమన్నారు. మండల ఏర్పాటు విషయమై సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లాలని, ఎన్నికల కంటే ముందుగానే మండలం ఏర్పాటు చేస్తూ జీవో జారీ చేయాలని జేఏసీ నాయకులు కోరారు. మండల ఏర్పాటుకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ అధికార యంత్రాంగం ప్రభుత్వానికి ఇంకా ప్రతిపాదనలు పంపకపోవడం విచారకరమన్నారు. మండల ఏర్పాటయ్యేవరకు ఉద్యమ కార్యాచరణ ప్రకటించి వివిధ రూపాల్లో పోరాడాలని పేర్కొన్నారు. ఈ విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పోరాట కార్యాచరణ రూపొందించాలని మండల సాధన సమితి నాయకులు నిర్ణయించారు. ఈ సందర్భంగా మండల సాధన సమితిని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకుడు బొల్లారపు బాబన్న, బూత్ నియోజకవర్గ అధికార ప్రతినిధి కిరణ్, సీనియర్ నాయకులు కేదారేశ్వర్‌రెడ్డి, రాజేశ్వర్, సోమన్న, రమేష్‌రెడ్డి, విఠల్, మల్కు, నారాయణరెడ్డి, ప్రతాప్, జ్ఞానేశ్వర్, కె.రమేష్‌రెడ్డి, సత్యనారాయణ, గజానన్, నవీన్, తూం రాంరెడ్డి, మోర్లు ఆశన్న, వెంకట్‌రెడ్డి, లింగారెడ్డి, లక్ష్మారెడ్డి, మల్లేష్ పాల్గొన్నారు.

కలెక్టర్ల నుండి వరుస ప్రశంసలు అందుకున్న ఏఈఓ



నవతెలంగాణ-పెంబి

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందించడం ఆనవాయితీగా వస్తోంది. మంగళవారం జరిగిన 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మండలంలోని ఇటిక్యాల వ్యవసాయ విస్తరణ అధికారి రాజ్‌కుమార్ వ్యవసాయ శాఖ తరపున ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసా పత్రం అందుకున్నారు. 2019లో కలెక్టర్‌గా పనిచేసిన ప్రశాంతి, తదనంతరం ముషారఫ్, ప్రస్తుతం వరుణ్‌రెడ్డి నుండి ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసలు అందుకున్నారు. జిల్లాలో పని చేసిన ముగ్గురు వరుస కలెక్టర్ల నుండి ప్రశంసలు అందుకున్న వ్యవసాయ శాఖ ఉద్యోగిగా గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల రైతులు, నాయకులు, సహచర ఉద్యోగులు ఏఈఓకు శుభాకాంక్షలు తెలిపారు.

అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్
బుధవారం 16 ఆగస్టు 2023

పారిశుధ్య కార్మికుల కష్టాలను గుర్తించిన ప్రభుత్వం

నవతెలంగాణ-బోథ్



రాష్ట్ర ప్రభుత్వం పారిశుధ్య కార్మికుల నిరంతరం చేస్తున్న శ్రమను గుర్తించి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మునుపెన్నడూ లేని విధంగా వారి జీవితానికి భరోసా కల్పిస్తూ, రూ.5లక్షల బీమా, మంగళవారం ఎంపీపీ తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయ అవరణలో కేసీఆర్ చిత్రానికి పాలాభిషేకం చేసి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కదం ప్రశాంత్, శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

బోథ్ రెవెన్యూ డివిజన్ సాధనకు సమైక్య ర్యాలీ

నవతెలంగాణ-బోథ్

మండలకేంద్రంలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాటికి 30వ రోజుకు చేరుకున్నాయి. రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అయ్యేంతవరకు ఉద్యమాన్ని ఆపేది లేదని డిమాండ్ అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సాజిద్‌ఖాన్ బోథ్ నియోజకవర్గ నాయకుడు జాధవ్ నరేష్, సంఘీభావం తెలిపారు. అలాగే మండల కేంద్రంలోని స్థానిక ప్రయివేట్ పాఠశాలలు వేదం, విజ్ఞాన్, నాగభూషణం, విద్యార్థులు రిలే శిబిరం వద్ద మద్దతు తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ సాదన సమితి సభ్యులు పాల్గొన్నారు.



మహనీయుల త్యాగఫలమే నేటి స్వాతంత్ర్యం

- అభివృద్ధి పథంలో నిర్మల్ జిల్లా
- మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి
- ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-నిర్మల్

ఎందరో మహనీయులు చేసిన పోరాటాలు, త్యాగాల ఫలితంగా నేడు మనం స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను పొందగలిగామని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా మంత్రి హాజరయ్యారు. కలెక్టర్ వరుణ్‌రెడ్డి, ఎస్పీ ప్రవీణ్‌కుమార్, మంత్రికి మొదటగా స్వాగతం పలికారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ విజయలక్ష్మితో కలిసి జెండాను ఆవిష్కరించారు. పోలీస్ గౌరవ వందనాలు స్వీకరించారు. అక్కడికి వచ్చిన ప్రజలకు అభివాదం చేశారు. ఈ సందర్భంగా ప్రజల ఉద్దేశించి జిల్లా అభివృద్ధిపై మాట్లాడారు. నిర్మల్ జిల్లా అభివృద్ధి పథంలో పయనిస్తోందని అన్నారు. శాఖ పరంగా జిల్లాలో వ్యవసాయంలో రైతుబంధు పథకం కింద ఇప్పటివరకు జిల్లాలో రూ. 2178. 57 కోట్లు రైతు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. రైతుబీమా కింద జిల్లాలో ఇప్పటివరకు 2,965 మంది రైతు కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున రూ. 148. 25 కోట్లు నామిని ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో కాలేశ్వరం 27, 28 ప్యాకేజీ కింద జిల్లాలోని 58 గ్రామాల్లో 50 వేల ఎకరాల సాగుకు గాను నీటిని అందజేయడానికి ఇప్పటి వరకు రూ.251. 264 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. పనులు కొనసాగుతున్నాయి అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అర్హులైన 7,335 గిరిజన లబ్ధిదారులకు పోడు భూములకు సంబంధించిన అటవీ హక్కు పత్రాలను అందజేయడం జరిగిందన్నారు. వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా వెయ్యి మంది లబ్ధిదారులకు వంద శాతం బీసీ ఆర్థిక చేయూతన కింద ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ పథకం కింద పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటివరకు 1,755 డబుల్ బెడ్ రూమ్ లను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. త్వరలో నిర్మాణంలో ఉన్న మరిన్ని డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు అందజేస్తామని అన్నారు. రహదారులు అభివృద్ధి విస్తరణ శాఖ ఆధ్వర్యంలో రూ. 354 కోట్ల నిధులతో 270 కిలోమీటర్ల రహదారులు అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అలాగే అంతర్గత రహదారులు, వంతెనలు నిర్మించడం జరుగుతుందని అన్నారు. మన ఊరు, మనబడి, మన బస్తీ, పథకం కింద జిల్లాలో 260 పాఠశాలలు ఎంపిక చేసి రూ.82 కోట్లతో 12 రకాల మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రాజెక్టు కార్యాలయంలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయడంతో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం నిలవడం గర్వకారణం అన్నారు. 2023-24 సంవత్సరాలు జిల్లాలోని 641 చెరువులు, కుంటలలో 440 లక్షల చేపల పిల్లలు విడుదల చేయడానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. నిర్మల్, సారంగాపూర్, భైంసా పట్టణాల్లో రూ.72.50 లక్షల విలువ గల చేపల మార్కెట్ల నిర్మాణం చేయడం జరిగిందన్నారు. పేద ఆడ పిల్లల పెళ్లి తల్లిదండ్రులకు భారం కాకుండా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ఆర్థిక సాయం అందజేస్తున్నామని అన్నారు. గొర్రెల పెంపకం పథకం కింద ఇప్పటివరకు 6,920 మంది లబ్ధిదారులకు ఒక్కో యూనిట్లు చొప్పున లక్ష 25 వేల చొప్పున రూ. 86.5 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. అలాగే రెండో విడతలో భాగంగా పంపిణీ చేయనున్నామని అన్నారు. ఉద్యాన వన శాఖ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 1,661 ఎకరాలలో 690 మంది రైతులు ఆయిల్ ఫామ్ మొక్కలు నాటడం జరిగిందని అన్నారు. ఈ మొక్కల సాగు చేసేలా అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. పట్టణ సమైక్యలు, సహాయక సంఘాలు, స్వయం సహాయక సంఘాలు, శ్రీనిధి కింద రుణాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. టీఎస్ ఐపాస్ చట్టం 2014 కింద జిల్లా వ్యాప్తంగా రూ.644.72 కోట్ల పెట్టుబడితో 250 యూనిట్లకు అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. శాంతిభద్రతలకై పోలీస్ శాఖ అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. మహిళల భద్రత కోసం షీటీం బృందాలు పనిచేస్తున్నాయని అన్నారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి మార్గంలో తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని అన్నారు. అనంతరం పలు పాఠశాలల విద్యార్థుల సంస్కృతిక, కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ప్రభుత్వాలు సంబంధిత సంక్షేమ పథకాల శకటాలు ఆకర్షించాయి. ప్రభుత్వ శాఖ సంబంధించిన స్టాళ మంత్రి పరిశీలించారు. ఉత్తమ సేవలదించిన ఉద్యోగులు, సంఘ సేవకులకు ప్రశంస పత్రాలను అందజేశారు. అంతగా ముందు మంత్రి క్యాంప్ కార్యాలయంలో, గాంధీ పార్క్, మున్సిపల్ కార్యాలయం, ధర్మసాగర్ చెరువు సమీపలో గల జాతీయ జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి కృషి

- మాజీ ఏపీపీఎస్సీ సభ్యులు పైడిపల్లి రవీందర్‌రావు

నవతెలంగాణ-ఖానాపూర్

రైతుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని, మాజీ ఏపీపీఎస్సీ సభ్యులు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పైడిపల్లి రవీందర్‌రావు అన్నారు. స్థానికంగా ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలో భాగంగా రైతు రుణమాఫీని రైతులకు కానుకగా అందించారని అన్నారు. కేసీఆర్ రైతుల పక్షపాతి అని అన్నారు. ఖానాపూర్ నియోజకవర్గం రైతుల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ కల్వకుంట్ల నారాయణ, నాయకులు బీసీ రాజన్న, కొండాడి గంగారావు, కొత్తపల్లి సురేష్ కుమార్, రమేష్ ఉన్నారు.

ప్రెస్‌క్లబ్ సభ్యులకు ఘన సన్మానం...

ఖానాపూర్ ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులను మంగళవారం ఏపీపీఎస్సీ మాజీ సభ్యులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పైడిపల్లి రవీందర్‌రావు ఘనంగా సన్మానించారు.

ఇంటలిజెన్సీ అధికారికి ప్రశంస



నవతెలంగాణ-తాంసి

అదిలాబాద్ జిల్లాలో రాష్ట్ర ఇంటలిజెన్సీ విభాగంలో ఏఎస్సైగా కృష్ణ గత కొన్ని సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తున్నారు. అదిలాబాద్ జిల్లాలోని వివిధ మండలాల్లో విధులు నిర్వర్తించి, గత సంవత్సరం నుంచి భీంపూర్ మండల ఇన్‌చార్జీగా పనిచేస్తున్నారు. అయన ఇంటలిజెన్సీ విభాగంలో అంకిత భావంతో పని చేసిన ఆయన విశిష్ట సేవలను గుర్తించి మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పెరేడ్ గ్రౌండ్‌లో ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఇంటలిజెన్స్ అధికారులతో పాటు పోలీస్ సిబ్బంది అభినందించారు.

ఆకట్టుకున్న కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు



నవతెలంగాణ-ఖానాపూర్

పంద్రాగస్టు వేడుకల్లో భాగంగా ఖానాపూర్ కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు వేసిన స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలు పలువురిని అలరించాయి. పంద్రాగస్టు వేడుకలో భాగంగా ఆ పాఠశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు భరతమాత, సుభాష్ చంద్రబోస్, గాంధీజీ, నెహ్రూ, తదితర స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలు అబ్బురపరిచాయి. అంతేకాకుండా విద్యార్థులకు ఆటపాటలు, చేసిన నృత్యాలు పలువురిని అలరించాయి.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-తాంసి

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం తాంసి, భీంపూర్ మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. ఉదయాన్నే విద్యార్థులు అయ పాఠశాలలకు చేరుకున్నారు. త్రివర్ణ పతాకాన్ని చేతపట్టుకొని భారత్ మాతకి జై అంటూ బ్యాండ్ వాయిస్తూ గ్రామ విధుల్లో ఊరేగింపు నిర్వహించారు. మొదటగా పోలీస్ స్టేషన్‌లో ఎస్సైలు శివరాం, లాల్ సింగ్ నాయక్, తమ పోలీస్ సిబ్బందితో పథకానికి గౌరవ వందనం చేసి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓలు శ్రీనివాస్ భూమయ్య, జెడ్పీటీసీలు సుధాకర్, రాజు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

జైనథ్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ మర్సెట్టి గోవర్ధన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు కోఆర్డినేటర్ లింగారెడ్డి, సర్పంచ్ దేవన్న, దేవాదాయ శాఖ చైర్మెన్ పుంద్రు వెంకటరెడ్డి, ఎంపీటీసీ సుదర్శన్, ఎంపీడీఓ గజానన్, ఏఓ వివేక్, తహసీల్దార్ శ్యాంసుందర్ పాల్గొన్నారు.

సిరికొండ : మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జాదవ్ శంకర్ నాయక్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై శ్రీకాంత్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అమృత్‌రావ్, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నర్మద పెంటన్న, కార్మిక సంఘం అధ్వర్యంలో కార్యదర్శి ఆలం, సంపదల సొసైటీ ఆధ్వర్యంలో చైర్మెన్ ప్రకాష్, బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అధ్యక్షులు అమూల్, గోర్బాండ్ బాలాజీ, షేక్ ఇమామ్, ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో అధ్యక్షుడు ఆశీల దత్తులు జెండావిష్కరణ చేశారు.

కడెం : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కడెం మండలంలోని ప్రతి గ్రామంలో అంగరంగ వైభవంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కడెం మండల తహసీల్దార్ కార్యాలయంలో కడెం తహసీల్దార్ రాజేశ్వరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీఓ కార్యాలయంతో పాటు మండలంలోని వివిధ శాఖ కార్యాలయాల్లో ఆ శాఖ అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మండల అభివృద్ధికై ఎల్లవేళలా తమ వంతు కృషి చేస్తున్న కడెం మండల విలేకరులను ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బందని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్యాలయ సిబ్బంది, కడెం మండల నాయకులు, కడెం ప్రజలు పాల్గొన్నారు.

ఖానాపూర్ : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే రేఖా నాయక్ జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో, తహసీల్దార్ కార్యాలయంలో, మున్సిపల్ కార్యాలయంలో, మార్కెట్ ఆఫీసులో, పోలీస్ స్టేషన్‌లో, ఫారెస్ట్ కార్యాలయంలో, ఐసీడీఎస్‌లో, ఆర్ అండ్ బి కార్యాలయంలో, ఫైర్ స్టేషన్‌లో, ప్రభుత్వ పాఠశాలల్లో, గ్రంథాలయంలో, సబ్ రిజిస్టర్ కార్యాలయంలో, ఆయా యువజన సంఘాలు కుల సంఘాలు ప్రయివేటు పాఠశాలలు తదితర వాటిలో జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రెస్‌క్లబ్‌లో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు సట్ల శంకర్ జెండా ఎగరవేశారు.

కుభీర్ : మండలంలోని అన్ని గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని ఆయా కార్యాయాల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లింబాద్రి, బీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూము రాజేశ్వర్, మాజీ జడ్పీటీసీ శంకర్ చవాన్, వైస్ ఎంపీపీ మోహియొద్దీన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎన్నిల అనిల్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, విద్యార్థులు, యువకులు ఉన్నారు.

ఇచ్చోడ : మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం, మేజర్ గ్రామ పంచాయతీ, మార్కెట్ కమిటీ కార్యాలయం, ప్రభుత్వం, ప్రయివేట్ పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

నార్నూర్ : మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సర్పంచులు, కార్యదర్శులు జెండాను ఆవిష్కరించారు. దీనితో పాటు మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ కనక మోతూ బాయి, ఎంపీడీఓ రమేష్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజలింగం, డీటీ అమృత్ లాల్, పోలీస్ స్టేషన్‌లో సీఐ ప్రేమ్ కుమార్, ఎస్ఐ రవికిరణ్, వివిధ శాఖ కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులు, శాఖల అధికారులు జెండాను ఎగురవేశారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాసర : మండల కేంద్రంలో పాటు ఆయా గ్రామాలలో



మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రజలందరూ ఘనంగా నిర్వహించున్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సునీత విశ్వనాథ పటేల్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పవనచంద్ర, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై గణేష్, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ లక్ష్మణరావు, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలో ఆయా ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్నతాధికారులు, బాసర ప్రెస్‌క్లబ్, వీడీసీ, బీఆర్ఎస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేసి స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకున్నారు.

ఇంద్రవెల్లి : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ పుష్పలత జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జీ తహసీల్దార్ రమేష్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. విద్యాశాఖ కార్యాలయంలో విద్యాధికారి నర్సయ్య, మేజర్ పంచాయతీలో సర్పంచ్ కొరెంగ గాంధారితో పాటు వివిధ ప్రభుత్వ కార్యాలయలు, పాఠశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.



ఆర్జీయూకేటీలో...

బాసర : ఆర్జీయూకేటీ యూనివర్సిటీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. యూనివర్సిటీలోని శాతవాహన మైదానంలో ఏర్పాటు చేసిన వేడుకలకు వీసీ ప్రొఫెసర్ వెంకటరమణ హాజరై జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ 29వ రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడి నాటి నుంచి అభివృద్ధి పథంలోకి దూసుకెళ్తోందని అన్నారు. రూ.80కోట్లతో విద్యార్థులకు వసతి సౌకర్యాలు కల్పిస్తూ, నాణ్యమైన విద్యను అందజేస్తున్నామని, అన్నారు. ప్రతి విద్యార్థి సృజనాత్మకత వైపు పయనించాలని సూచించారు. విద్యార్థులు చదువుతోపాటు సాంస్కృతిక క్రీడా రంగాల్లో రాణించేందుకు ప్రత్యేకంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఆర్జీయూకేటీ విద్యార్థిని లహరి విదేశంలో ఇంటర్నేషనల్ యునైటెడ్ నేషన్స్ 12వ కాన్ఫరెన్స్‌కు హాజరై ప్రసంగించడం ఎంతో అభినందించదగిన విషయమని అన్నారు. పీయూసీలో ద్వితీయ సంవత్సరంలో చదువుతున్న శ్రీపాదరెడ్డి డ్రోన్ తయారుకు అయ్యే ఖర్చు నలభై వేల రూపాయలను విశ్వవిద్యాలయం నుంచి అందించడం జరిగిందన్నారు. విద్యార్థులకు ప్రతిభకు పట్టం కట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం విశ్వవిద్యాలయం సమన్వయంతో పని చేస్తుందని తెలిపారు. అంతకుముందు విద్యార్థుల, సెక్యూరిటీ సిబ్బంది. రిటైర్డ్ ఆర్మీ సిబ్బంది చేసిన పెరేడ్, పిరమిడ్ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. కల్చరల్ అండ్ సోషల్ ఆక్టివిటీ క్లబ్ తరుపున నృత్యాలు, పాటలు అలరించాయి. కార్యక్రమంలో అసోసియేట్ డిన్స్ సృజన, నాగసాయి, ఫైనాన్స్ ఆఫీసర్ అనిల్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ కోఆర్డినేటర్ దావులు, వినోద్, కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ విజయకుమార్, ప్రభాకర్, పీడీ శ్యాంబాబు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌టౌన్ : మహనీయుల పోరాట ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, వారి స్పూర్తితో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ దేశాన్ని అభ్యున్నతి పథంలో నడపాలని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. మహనీయుల చిత్రపటాల వద్ద పుష్పాంజలి ఘటించారు. అనంతరం త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన చేశారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే జోగు రామన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అదేవిధంగా పట్టణంలోని శాంతినగర్, ఏడీసీసీ బ్యాంకు కార్యాలయంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డితో పాటు పలువురు నాయకులు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎందరో మంది మహనీయుల త్యాగ ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం లభించిందని, వారి పోరాట స్పూర్తిని ఆదర్శంగా తీసుకుంటూ ముందుకు సాగాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ గోడం నగేష్, పార్టీ పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్, మహిళా విభాగం అధ్యక్షురాలు స్వరూప రాణి, రైతుబంధు సమితి కోఆర్డినేటర్ రోకండ్ల రమేష్, దుర్గం శేఖర్ పాల్గొన్నారు.

తలమడుగు : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలో ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాలలో మువ్వన్నెల జెండాను మంగళవారం ఎగురవేశారు. జెండాను ఎగిరేసిన వారిలో తహసీల్దార్ కార్యాలయంలో రాజమోహన్, ఎంపీపీ కళ్యాణలక్ష్మి రాజేశ్వర్, సహకార సంఘం అధ్యక్షులు ముడుపు దామోదర్‌రెడ్డి, పశు వైద్యాధికారి దూద్‌రాం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ హరీష్, గ్రామపంచాయతీ సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి మహేందర్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వినోద్ రెడ్డి, ప్రాథమిక పాఠశాలలో వెంకటరమణ, అంబేద్కర్ విగ్రహం ముందు ఆ సంఘ నాయకులు శ్రీనివాస్, స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై ధనశ్రీ, మహారాష్ట్రలో బ్యాంక్ మేనేజర్ శ్రీకాంత్, అంగన్‌వాడీ కేంద్రాల్లో మంజుల, రమణ, పద్మ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.





టీఎస్ఆర్టీసీ చైర్మెన్‌ను కలిసిన బోథ్ నాయకులు



నవతెలంగాణ-బోథ్

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆర్టీసీ చైర్మెన్‌ను బోథ్ మండలం సొనాల గ్రామానికి చెందన తెలంగాణ ఉద్యమకారుడు బోథ్ మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి చిలుకూరి నరేందర్ మంగళవారం తన ఇంట్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట నాయకుడు వినయ్ కుమార్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

- ఇద్దరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-నిర్మల్

పట్టణంలోని డాక్టర్ లైన్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందగా ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..వివిధ ప్రయివేట్ ఆసుపత్రుల్లో విధులు నిర్వర్తిస్తున్న హరీష్(20), పవన్, గంగయ్య మంగళవారం ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ట్రెండ్స్ దుకాణం ఎదుట ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీ కొట్టారు. దీంతో బోథ్ మండలానికి చెందిన హరీష్ అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్ర గాయాలైన పవన్, గంగయ్యను ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు కండక్టర్ ఉద్యోగానికి రాజీనామా

నవతెలంగాణ-పెంబి

నిర్మల్ జిల్లాలోని ఎస్టీ నియోజకవర్గమైన ఖానాపూర్‌లో అప్పుడే ఎన్నికల హడావుడి మొదలైంది. వివిధ పార్టీల నుంచి టికెట్లు ఆశిస్తున్న అభ్యర్థుల పేర్లు గ్రామాల్లో వినిపిస్తున్నాయి. అన్ని పార్టీల్లో లోకల్ నాన్ లోకల్ అనే నినాదాలు తెరపైకి వస్తున్నాయి. లోకల్ అభ్యర్థికే ఈసారి ప్రాధాన్యం దక్కుతుందని ప్రధాన పార్టీలు భావిస్తున్నాయి. ఖానాపూర్ నియోజకవర్గంలో నుంచి కాంగ్రెస్ పార్టీ టికెట్‌ను కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న గంగాధర్ నాయక్, ధన్సింగ్ ఆర్టీసీ ఉద్యోగి టికెట్ ఆశిస్తున్న ఆశావాహుల్లో ఒకరు ఎమ్మెస్సీ పూర్తి చేశాడు. పెంబి మండలం ఇటిక్యాల తండా కాంగ్రెస్ పార్టీ టికెట్ రేసులో ఉన్నారు.

ఉత్తమ విద్యార్థికి నగదు పురస్కారం

నవతెలంగాణ-చెన్నూర్



పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ అత్యధిక మార్కులు సంపాదించిన తడకల శశాంతు అనే విద్యార్థికి, కీర్తిశేషులు పులి ప్రభాకర్ రావు స్మారకార్థం వారి కుమారుడు పులి కిషోర్ రూ.10116 ఆర్థిక సాయం అందజేశారు. విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు, గురు కృప స్పోర్ట్స్ ప్రధాన కార్యదర్శి కారంగుల రామయ్య గారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ అత్యధిక మార్కులు సంపాదించిన విద్యార్థులకు ఈ పురస్కారాన్ని అందజేయడం చాలా ఆనందదాయకమని ఆయన అన్నారు.

కార్యదర్శికి ఉత్తమ పురస్కారం

నవతెలంగాణ-జన్నారం



మండలంలోని దేవునిగుడా గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న సరితకు ఉత్తమ పురస్కారం లభించింది. గ్రామపంచాయతీ అభివద్ధిలో ఉత్తమ సేవలు అందించిన ఆమెకు ప్రభుత్వ విప్ బాల్క సుమన్, మంచిర్యాల జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నాయక్, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఈ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా సరితను, ఆ గ్రామ సర్పంచ్ గుర్రం శిరీష గోపాల్‌రెడ్డి అభినందించారు.

అవార్డు గ్రహీతకు న్యాయమూర్తి అభినందన



నవతెలంగాణ-చెన్నూర్

నియోజకవర్గంలోని క్యాతన్ పల్లి మున్సిపాలిటీకి చెందిన అడ్వకేట్ రాజలింగు మోతె కు లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ నుండి ఉత్తమ సామాజిక, మానవ హక్కుల కార్యకర్త అవార్డు పొందినందుకు చెన్నూర్ జూనియర్ సివిల్ జడ్జి చల్లారి సంపత్ కుమార్ తోపాటు పలువురు సీనియర్ అడ్వకేట్స్ అభినందించారు. మంగళవారం చెన్నూరు కోర్టు పరిధిలో న్యాయమూర్తి చల్లారి సంపత్ కుమార్ చేతుల మీదుగా ఈ అవార్డును అడ్వకేట్ రాజలింగు మోతె అందుకున్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ఇలాంటి అవార్డులు మరెన్నో పొందాలని ఆకాంక్షించారు. అడ్వకేట్స్ సోషల్ ఇంజనీర్స్ అని, సామాజిక కార్యక్రమాలలో ప్రతి అడ్వకేట్ పాల్గొనాలని, మానవ హక్కులు, బాధ్యతలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో చెన్నూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లేశంగౌడ్, సీనియర్ అడ్వకేట్ ఏ.రాంబాబ్ పాల్గొన్నారు.

సమిష్టిగా మండల అభివృద్ధికి కృషి

నవతెలంగాణ-జన్నారం

మండల అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేద్దామని జన్నారం మండల నూతన తహసీల్దార్ వనజారెడ్డి అన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ వనజారెడ్డిని మండల ఎంపీపీ మాదాడి సరోజన, జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, కోఆప్షన్ సభ్యుడు మున్వర్‌అలీ ఖాన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజారాంరెడ్డిలు, కాంగ్రెస్ నాయకులు మోహన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మునావర్ అలీ ఖాన్, ఎంపీటీసీ మమ్మద్ రియాజుద్దీన్, సర్పంచ్ జాడి గంగాధర్, ఇతర ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవడానికి నాయకులు ప్రజాప్రతినిధులు సహకరించాలని తహసీల్దార్ కోరారు.

పెసా మొబలైజర్‌కు ఉత్తమ పురస్కారం

నవతెలంగాణ-కెరమెరి



77 వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం మండలంలోని ధనోరా గ్రామానికి చెందిన పేసా మొబలైజర్ మండల అధ్యక్షుడు మడావి భరత్ భూషణ్ ఐటీడీఏ పీఓ చాహత్ బాజ్‌పాయి చేతులమీదుగా ఉత్తమ పురాస్కారాన్ని అందుకున్నారు. మండలంలోని ఆదివాసుల సమస్యలను ఎప్పటికప్పుడు జిల్లా పేసా మొబలైజర్‌కి తెలియజేయడం, గిరిజనులకు గ్రామ సభలు ఏర్పాటు చేసి ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు విరాసత్ చేపించడం, డ్రాప్ ఔట్ పిల్లలను బడిలో చేర్పించడం లాంటి సమస్యలను పరిష్కరించడంలో చురుకుగా పని చేసినందుకు గాను ప్రశంసా పత్రం అందుకున్నట్లు ఆయన తెలిపారు. ఎంపీపీ పెందూర్ మోతీరాంతో పాటు పలువురు గిరిజన సంఘం నాయకులు మాడావి భరత్ భూషణ్‌ను అభినందించారు.

మానవాళి మనుగడకు మొక్కలే జీవనాధారం

నవతెలంగాణ-జన్నారం

మానవ మనుగడ సక్రమంగా సాగాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పొన్కల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జక్కు భూమేష్ అన్నారు. మండలంలోని పొనకల్ మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలను నాటారు. మొక్కలను నాటడమే కాదు వాటిని సంరక్షించి వృక్షాలుగా తయారు చేసినప్పుడే మంచి ఫలితం ఉంటుందన్నారు. చెట్ల వల్ల వాతావరణ సమతుల్యతగా ఉంటుందన్నారు. మంచి వర్షాలు కురిసి స్వచ్ఛమైన వాతవరణాన్ని నెలకొల్పుకోవచ్చన్నారు.

ఉత్తమ కానిస్టేబుల్‌గా ప్రశంసా పత్రం

నవతెలంగాణ-కెరమెరి

స్థానిక పోలీస్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రేమ్ మంగళవారం స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎస్పీ సురేష్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ కానిస్టేబుల్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. అనంతరం ఎస్పీతో పాటు ఎఎస్పీ, డిఎస్పీలు అభినందించారు.

సామూహిక హరితహారం

నవతెలంగాణ-హాజీపూర్

ఎమ్మెల్యే దివాకర్ రావు, ఎంపీపీ మందపల్లి స్వర్ణలతల జన్మదినం సందర్భంగా రాపాల్లి రాజేశ్వర్‌రావు రాపల్లిలో సామూహిక హరిత హారం కార్యక్రమం నిర్వహించారు. రాపల్లి, నర్సింగాపూర్ గ్రామాల ప్రజలు మాజీ వైస్ ఎంపీపీ మందపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ అబ్దుల్ హై, ఏపీఓ మల్లయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు మట్టపల్లి మంజుల, ఆనె మల్లేష్‌లు పాల్గొన్నారు. వంద మొక్కలు ఒకే సారి నాటి ఎమ్మెల్యే, ఎంపీపీపై వారి అభిమానాన్ని చాటుకున్నారు.

దివ్యాంగులకు ఉచిత బస్సు పాసుల పంపిణీ

నవతెలంగాణ-హాజీపూర్

స్నేహా పౌండేషన్ ఆధ్వర్యంలో మంచిర్యాల బస్ స్టేషన్‌లో 100 మంది దివ్యాంగులకు మంగళవారం ఉచిత బస్సు పాసుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ రవీంద్రన్ మాట్లాడుతూ దివ్యాంగులకు ఉచిత బస్సు పాసుల పంపిణీకి స్నేహా పౌండేషన్ వారు ముందుకు రావడం చాలా అభినందయమని వారన్నారు. స్నేహా పౌండేషన్ చైర్మన్ కె.వి.ప్రతాప్ మాట్లాడుతూ స్నేహా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. గతంలో పేద విద్యార్థులకు విద్యాబోధన, రక్తదాన శిబిరం, దివ్యాంగులకు చేయూత, లాంటి అనేక సేవా కార్యక్రమాలు స్నేహా పౌండేషన్ ద్వారా నిర్వహించినట్లు తెలిపారు. దానిలో భాగంగానే దివ్యాంగులకు ఉచిత బస్సు పాసుల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహా పౌండేషన్ జనరల్ సెక్రటరీ డా.కే.వి. చిదానంద కుమారి, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి వొడ్నాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు వంగల దయానంద్, సెక్రెటరీ నల్ల రవి, ఐఎన్‌టీయూసీ నాయకులు రజాక్, జిల్లా నాయకులు కొమురవెల్లి శ్రీధర్, జైపాల్‌రెడ్డి, రాజేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అభివృద్ధిలో దేశానికి దిక్సూచి తెలంగాణ

- ప్రగతి దిశలో గిరిజన జిల్లా
- సమగ్ర అభివృద్ధికి కృషి
- ప్రభుత్వ విప్ సుంకరి రాజు
- ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో అన్ని రంగాల్లో దూసుకుపోతూ దేశానికే దిక్సూచిగా నిలుస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ సుంకరి రాజు అన్నారు. నూతన కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో మొట్టమొదటిసారిగా జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ అధ్యక్షతన నిర్వహించిన 77 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, అనంతరం జాతీయ జెండా ఆవిష్కరించి, జిల్లా అభివద్ధిపై మాట్లాడారు. అన్ని శాఖల సమ్మిళిత అభివృద్ధితో జిల్లా ముందుకు సాగుతుందన్నారు. సంక్షేమ పథకాల అమల్లో భాగంగా యాదవులకు జిల్లాలో 2245 యూనిట్ల గొర్రెలు అందజేసినట్లు తెలిపారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో 4000 మంది సభ్యులను 60 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల్లో నమోదు చేసుకున్నట్లు వివరించారు. అడ ప్రాజెక్టులో 503 మంది లైసెన్స్ పొంది చేపల వేటతో ఆర్థిక పరిపుష్టి సాధిస్తున్నారని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం అటవీశాఖ ఆధ్వర్యంలో 66 శాతం అటవీ పునరుద్ధరణ కార్యక్రమాలు పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లాలో రహదారులకు ప్రాధాన్యత ఇచ్చి పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో వివిధ పథకాల ద్వారా 76 రహదారులు మరమ్మతులు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. వీటిలో ఇప్పటికే కొన్ని పూర్తి చేసినట్లు వివరించారు. గుండి వంతెనకు గతంలో మంజూరు చేసిన మొత్తానికి అదనంగా 3.91 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించి 565 ఇండ్ల నిర్మాణానికి అగ్రిమెంట్ అయినట్లు వివరించారు. వీటిలో 21 పూర్తి కాగా 318 వివిధ స్థాయిలో ఉన్నాయన్నారు. రహదారులు భవనాల శాఖ ఆధ్వర్యంలో ఎల్ డబ్ల్యూ పథకం ద్వారా మూడు దశల్లో 33 బ్రిడ్జిలకు నిధులు మంజూరు అయ్యాయని, వీటిలో ఇప్పటికే నాలుగు బ్రిడ్జిలు పూర్తి చేసి మిగితా బ్రిడ్జిలు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. మారుమూల ప్రాంతంలో వైద్య సేవలు మెరుగుపరిచే ఉద్దేశంతో టీ హబ్ ద్వారా 134 రకాల పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లాలో ఇప్పటివరకు 23,770 మందికి పరీక్షలు చేసినట్లు తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమం ద్వారా 240686 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 50,312 మందికి అద్దాలు అందజేసినట్లు తెలిపారు. విద్య వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచిత పుస్తకాలతో పాటు యూనిఫామ్ అందజేస్తున్నామని, దీనిలో భాగంగా జిల్లాలోని 1504 పాఠశాలల్లో 53101 మంది విద్యార్థులకు రెండు జతల యూనిఫార్మ్ 3,89,510 పుస్తకాలు 6 నుండి 12 తర్వాత విద్యార్థులకు 2,21,396 నోట్ బుక్స్ అందజేశామన్నారు. మైనారిటీలకు జిల్లాలో 230 కుట్టు మిషన్లు అందజేశామన్నారు. ఆసరా పెన్షన్ ద్వారా 56182 మంది లబ్ధి పొందుతున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కువగా ఆదివాసి గిరిజనులు ఉంటున్నారని వారి అభివృద్ధి కోసం గిరి వికాసం ద్వారా త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. నిరంతర విద్యుత్ అందజేస్తున్నామని దీనికోసం అవసరమైన చోట సబ్ స్టేషన్లు విద్యుత్ లైన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి ఇంటికి శుద్ధమైన తాగునీటిని మిషన్ భగీరథ ద్వారా అందిస్తున్నామని జిల్లాలో 1144 ఆవాసాలు భగీరథ నీటిని వాడుతున్నారని తెలిపారు. తాగునీటి అభివృద్ధి కోసం వార్ధా నదిపై నూతన ప్రాజెక్టు నిర్మించడం కోసం ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. దళిత బంధు ద్వారా జిల్లాలో 177 మంది లబ్ధి పొందినట్లు వివరించారు. రెండో విడత దళిత బంధు ద్వారా ఒక్కో నియోజకవర్గానికి 1100 మంది చొప్పున జిల్లాలో 2200 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు వివరించారు. సమాజంలో ప్రతి వర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, దీనిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కోవలక్ష్మి, ఆసిఫాబాద్, సిర్పూర్ ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు, కోనేరు కోనప్ప, జిల్లా ఎస్పీ సురేష్ కుమార్, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, అదనపు ఎస్పీ అచ్చే శ్వరరావు జడ్పీటీసీ నాగేశ్వరరావు, ఎంపీపీ మల్లికార్జున్ పాల్గొన్నారు.

ఘనంగా 77వ స్వాతంత్ర్య వేడుకలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా వ్యాప్తంగా 77వ స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మువ్వన్నెల జెండా ఊరువాడ రెపరెపలాడింది. స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటేనే భవిష్యత్తులో చేపట్టాల్సిన అంశాలను పలువురు ప్రస్తావించారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ చైర్పర్సన్ క్యాంప్ కార్యాలయంలో చైర్పర్సన్ కోవలక్ష్మి జెండా ఎగురవేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆత్రం సక్కు జాతీయ జెండా ఎగురవేశారు. ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ జెండా ఎగురవేసి ఉత్తములను సన్మానించారు. లైబ్రరీలో లైబ్రేరియన్ సతీదేవి ఎగురవేయగా సిబ్బంది రాములు, సలీం, వెంకటరమణ విద్యార్థులు పాల్గొన్నారు. మాతృశ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ బాలాజీ, చైతన్య కళాశాలలో జడ్పీ చైర్ పర్సన్ కోవలక్ష్మి, కళాశాల చైర్మన్ నాగేశ్వరరావు జెండా ఎగురవేయగా కరస్పాండెంట్ సాయిని రాజశేఖర్, ప్రిన్సిపల్ శ్రీనివాస్, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘ భవనం వద్ద సంఘం జిల్లా అధ్యక్షుడు బాలకిషన్ మండల అధ్యక్షుడు కమలాకర్‌లు జెండా ఆవిష్కరించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో చైర్పర్సన్ కోవలక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు, సీఈఓ రత్నమాల, జడ్పీటీసీలు నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు విశ్వ ప్రసాద్, టీపీసీసీ నాయకురాలు సరస్వతి తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కొత్తపెల్లి శ్రీనివాస్ జండా ఆవిష్కరించారు. టీడీపీ కార్యాలయంలో పార్లమెంట్ కార్యదర్శి పెరుగు ఆత్మరావ్, సీపీఐ(ఎం) కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యుడు దుర్గం దినకర్, కార్తీక్, రాజేందర్, బీఎస్పీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకుడు బుక్య రాజు జెండా ఆవిష్కరించారు. ఐకేపీ కార్యాలయంలో ఏపీడి శ్రీనివాస్ జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో జిల్లా అధికారి నీరజ్ కుమార్ టిబ్రేవాల్ జెండా ఆవిష్కరించి, అవార్డుల ప్రధానం చేశారు. బాల రక్ష భవన్లో డీసీపీఓ మహేష్, సబ్ జైల్ ఎదురుగా చౌరస్తాలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్ జండా ఆవిష్కరించారు.



రామకృష్ణాపూర్‌లో..

రామకృష్ణాపూర్ : 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మంగళవారం క్యాతనపల్లి పురపాలక సంఘ కార్యాలయము ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ మహాత్మా గాంధీ, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఏ.సాగర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జీ.వెంకట నారాయణ, పాల్గొన్నారు. పట్టణంలోని నాయి బ్రాహ్మణ సేవా సంఘం కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.

కెరమెరి : 77 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను మండలంలో ఘనంగా జరుపుకున్నారు. పోలీస్టేషన్‌లో ఎస్సై జీ.విజయ్ కుమార్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ పెందూర్ మోతీరాం, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రాథోడ్ బయన బాయి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఆడే ప్రకాష్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జామీర్ ఖాన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వినోద్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రధాన రహదారి గుండా ర్యాలీ నిర్వహించారు.

మందమర్రి : పట్టణంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పోలీస్ స్టేషన్, జీఎం కార్యాలయం, ఎస్ అండ్ పీసీ, ప్రభుత్వ, ప్రైవేట్, పార్టీల కార్యాలయాలు, విద్యా సంస్థలు, ప్రెస్ క్లబ్, వ్యాపార, కుల సంఘాలు, యూనియన్ల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో సీఐ మహేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చంద్రకుమార్, ఏఎస్సై



జన్నారంలో..

రామన్న పాల్గొన్నారు. జీఎం కార్యాలయంలో జనరల్ మేనేజర్ మోహన్ రెడ్డి పతాకావిష్కరణ చేసి అధికారులకు కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. మునిసిపాలిటీ కార్యాలయంలో ప్రత్యేకాధికారి, జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ నరేందర్ జెండాను ఆవిష్కరించారు.

చింతలమానేపల్లి : మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలతో పాటు, గ్రామ పంచాయతీ కార్యాలయంలో, అంగన్‌వాడీ కేంద్రాలలో జెండాను ఎగరేశారు. మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగరాజు గౌడ్ జెండాను ఎగురవేశారు. ఎంపీడీఓ ఎంపీపీ డుబ్బుల నానయ్యా, పోలిష్‌స్టేషన్ లో ఎస్సై వెంకటేష్, పంచాయితీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి సుధాకర్‌రెడ్డి జెండాను ఎగురవేశారు.

జన్నారం : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వనజారెడ్డి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మాదాడి సరోజన, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై పి.సతీష్, మార్కెట్ కమిటీ యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీపతి పద్మ బుచ్చన్న, ఎంఈఓ కార్యాలయంలో విజయ్ కుమార్, ప్రభుత్వాసుపత్రిలో వైద్యురాలు డ్రా.ఉషశ జాతీయ జెండాను ఎగురవేశారు. అదేవిదంగా మండంలో ఆయా గ్రామాల్లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు.

తాండూర్ : తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మాధవి జెండా ఎగురవేసి పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ పూసల ప్రణయ్ కుమార్ జెండా ఎగురవేయగా వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారి కిరణ్మయి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.



ఆసిఫాబాద్ జడ్పీ కార్యాలయంలో

హాజీపూర్ : ఎంపీడీఓ కార్యాలయంలో ఏంపీపీ మందపల్లి స్వర్ణలత జెండా ఎగురవేశారు. ఎంపీడీఓ అబ్దుల్ హై, ఏపీఓ మల్లయ్యలు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌ఛార్జి తహసీల్దార్ హరిత జెండా



తాండూర్‌లో..

ఎగురవేశారు. ఏఓ రజిత, ఏపీఎం శ్రీనివాస్ గౌడ్, కార్యాలయ సిబ్బంది, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు. మండల ఏపీవో మల్లయ్య,ఇంచార్జీ తహశీల్దార్ హరిత లకు ఉత్తమ ఉద్యోగ అవార్డులు రావడంతో తోటి సిబ్బంది, ప్రజా ప్రతినిధులు వారికి శుభాకాంక్షలు తెలిపారు. గుడిపెట్ 13వ బెటాలియన్‌లో కమాండెంట్ జమీల్ పాషా జెండా ఎగురవేసి, అడిషనల్ కమండెంట్ చౌహాన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

కాసిపేట్ : ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ రొడ్డ లక్ష్మీ, తహసీల్దార్ కార్యాలయం తహసీల్దార్ వేణుగోపాల్, సహకార సంఘం కార్యాలయం వద్ద సహకార చైర్మన్ నీలా రాంచందర్, పెద్దనపల్లిలో జడ్పీటీసీ పల్లె చంద్రయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ విక్రంరావు. ఎంపీడీఓ ఎంఏ అలీం, ఎంపీటీసీ కొండబత్తుల రాంచందర్. బీఆర్ఎస్ కార్యదర్శి మోటూరి వేణు, ఉప సర్పంచ్లు బోయిని తిరుపతి, పిట్టల సుమన్, మాజీ జడ్పీటీసీ రౌత్ సత్తయ్య పాల్గొన్నారు.

దహెగాం : మండలకేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్స వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కవిత, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ కంబగోని సులోచన, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సనత్‌కుమార్, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ స్పందన, వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ అధికారి వంశీకృష్ణ, ప్రెస్‌క్లబ్‌లో అధ్యక్షుడు రామ్మోహన్, ఆయా గ్రామాల్లో సంబంధిత శాఖ అధికారులు, సర్పంచ్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

పెంచికలపేట్ : మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సరిత, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ జాజిమొగ్గ సుజాత, ఆరోగ్యకేంద్రంలో వైద్యాధినాకి నేహా తస్లీమా, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై కొమురయ్య జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

రెబ్బెన : మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ జుమ్మి సౌందర్య ఆనంద్ అంబేద్కర్, గాంధీజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, ఏపీఎం రాజ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

జైపూర్ : మండల పరిధిలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఎండీఓ కార్యాలయంలో జడ్పీటీసీ మేడి సునిత తిరుపతితో కలిసి ఎంపీపీ గోదారి రమాదేవి లక్ష్మన్, మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రమేష్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ఉపేందర్‌రావు, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ మార్క్‌గ్లాడ్సన్ జాతీయ జెండా ఆవిష్కరించారు.

కౌటాల : మండలకేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో 77వ పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మండలకేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో వైస్ ఎంపీపీ నికోడె అమృక్క, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మస్కుర్‌అలీ, పోలీస్‌స్టేషన్‌లో సీఐ సాదిక్‌పాషా, ఎంఆర్‌సీ కార్యాలయంలో ఎంఈఓ సోమయ్య, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ రాజేష్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రమేష్ జెండాను ఆవిష్కరించారు.

బెజ్జూర్ : పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై విక్రమ్ మువ్వన్నెల జెండాను ఆవిష్కరించగా తహసీల్దార్ కార్యాలయంలో డీటీ రమేష్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ రోజారమణి, గ్రామ పంచాయతీలో సర్పంచ్ అన్సర్‌హుస్సేన్ జెండాను ఆవిష్కరించారు.

వాంకిడి : మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రెహీమొద్దీన్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ముండె విమలాబాయి, వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయాధికారి మిలింద్‌కుమార్, విద్యుత్ శాఖ కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారి మణుకుమార్, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీఓ రెటిక, ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్ ఉప్రె విజయ్, పోలీస్‌స్టేషన్‌లో సీఐ శ్రీనివాస్, అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో, పాఠశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.



మందమర్రిలో..



రెబ్బెనలో..



కాసిపేటలో..

గృహలక్ష్మి లబ్ధిదారుల కోసం సర్వే

నవతెలంగాణ - పెంచికల్‌పేట్



తెలంగాణ ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి ఎంపీడీఓ గంగాసింగ్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సర్వే నిర్వహిస్తున్నారు. సర్వేలో భాగంగా దరఖాస్తుదారుల ఇంటి వద్దకు వెళ్లి వారి కుటుంబం పూర్తి సమాచారాన్ని సేకరిస్తున్నారు. మండలంలో 541 మంది దరఖాస్తుదారుల సర్వే పూర్తయ్యిందని ఎంపీడీఓ తెలిపారు. గ్రామ పంచాయతీల్లో గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో ఇంటింటికి సర్వే నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

టిప్పర్‌ను ఢీకొట్టిన ట్రావెల్స్ బస్సు

నవతెలంగాణ-ఇచ్చోడ

రోడ్డు మరమ్మతులు కోసం కావాల్సిన మెటీరియల్ లోడుతో ఆగి ఉన్న టిప్పర్‌ను ప్రయివేట్ ట్రావెల్స్ బస్సు ఢీ కొట్టింది. ఈ సంఘటన సాత్ నంబర్ గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై జరిగింది. స్థానికులు, ఎస్సై నరేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..రోడ్డుపై గుంతలు పూడ్చడానికి కావలిసిన మెటీరియల్ లోడుతో ఆగివున్న టిప్పర్‌ను అతి వేగం, అజాగ్రత్తగా వచ్చిన ట్రావెల్ బస్సు ఢీకొట్టింది. అందులో ఉన్న 8 మందికి స్వల్ప గాయాలయ్యాయి. ఇదే సమయంలో నేరడిగొండ జడ్పీటీసీ అనిల్ జాదవ్ ఇచ్చోడ నుండి నేరడిగొండకు వెళ్తుండగా సంఘటనను గమనించారు. వెంటనే గాయపడిన బాధితులను అంబులెన్స్ ద్వారా నేరడిగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆయన వెంట అనిల్ యువ సైన్యం కార్యకర్తలు ఉన్నారు.

నేటి నుండి కాంట్రాక్టు ఏఎన్ఎంల సమ్మె



నవతెలంగాణ - హాజీపూర్

కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు బుధవారం నుండి సమ్మెలోకి వెళ్తున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ తెలిపారు. సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ముఖ్యకార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షురాలు పద్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న అన్ని రకాల కాంట్రాక్టు ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని దశల వారీగా ప్రభుత్వానికి విన్నవించినా ప్రభుత్వం పట్టించుకోలేదని పేర్కొన్నారు. నేటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తామన్నారు. జిల్లాలో ఉన్న అన్ని రకాల కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు అందరూ సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదిలక్ష్మి, సరిత, వెంకటేశ్వరి, వసంత, దివ్య సత్యవతి, విజయ, స్వప్న పాల్గొన్నారు.

దేవాపూర్ నాయకపుగూడలో కబడ్డీ పోటీలు



నవతెలంగాణ - కాసిపేట

క్రమ శిక్షణతో ఆటలతో పాటు చదువులపై దృష్టి సారించాలని దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు క్రీడాకారులకు సూచించారు. మంగళవారం మండలంలోని దేవాపూర్ నాయకపుగూడ క్రీడా మైదానంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండల స్థాయి కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించారు. దేవాపూర్ యాదవ్ సంఘం జట్టు మొదటి స్థానంలో నిలిచింది. దేవాపూర్ అచ్యుతావుగూడెం రెండో బహుమతి సాధించింది. విజేతలకు ఎస్ఐ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మడావి అనంతరావు, సర్పంచ్ ఆడె జంగు, జైరాం, కొమ్ముల బాపు, జక్కుల చంటి, రొడ్డ కిష్టయ్య, సిడాం రాజు, కనక గోవర్ధన్, సోయం సూరు, సిడాం లక్ష్మణ్, సోయం ఈశ్వర్, కబడ్డీ అసోసియేషన్ మండల అధ్యక్షుడు ఆత్రం జంగు పాల్గొన్నారు.

యువజన సంఘం కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-బజార్‌హత్నూర్

మండల కేంద్రంలోని యువ చైతన్య యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం యూత్ సంఘ భవనంలో సీనియర్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా బత్తిని సాయికృష్ణ, ఉపాధ్యక్షుడిగా సూది మణికంఠ, పడిపెల్లి ధనుంజయ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు యూత్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ మరిన్ని సేవా కార్యక్రమాలు యూత్ ఆధ్వర్యంలో చేపడుతూ అందరి మన్ననలు పొందుతామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ యూత్ సభ్యులు రాజేశ్వర్, నరేందర్, లక్ష్మణ్, సంతోష్, మిట్టు,అశోక్, విశ్వేశ్వర్ , ప్రశిత్, శివ, కళ్యాణ్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-భీమిని

నూతన తహసీల్దార్‌గా బి.కర్ణాదాస్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటామని, సిబ్బంది టైంకు కార్యాలయంలో ఉండేలా చూస్తామని తెలిపారు. తహసీల్దార్‌కు సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

ఉత్తమ సేవలతోనే గుర్తింపు



నవతెలంగాణ-కుభీర్

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో కుభీర్ మండలంలోని కస్రా గ్రామ సర్పంచ్ సుష్మ అశోక్, గ్రామ ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండి గ్రామాన్ని అభివృద్ధి పర్చడంతో వారి సేవలను గుర్తించి, వారికి అదే విధంగా ఉపాధిహామీ కార్యాలయంలో ఏపీఓగా పని చేస్తున్న రాథోడ్ హరిలాల్‌కు వ్యవసాయ సహకార సంఘం సీఈఓగా పని చేస్తున్న క్రాంతి కుమార్, రైతులకు ఎల్లపుడు అందుబాటులో ఉండి వారికి అవసరమైన ఎరువులు విత్తనాలు, రుణాలు అందజేయడంతో వారిని గుర్తించి మంగళవారం జిల్లా కేంద్రంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డులను అందజేశారు.

గిరిజనుల అభివృద్ధికి నిరంతర కృషి



- ఐటీడీఏ పీఓ చాహత్ బాజ్‌పాయ్

నవతెలంగాణ-ఉట్నూర్

షెడ్యూల్ ప్రాంతంలోని గిరిజనుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అమలు చేస్తూ నిరంతరంగా గిరిజనులకు అభివృద్ధికి కృషి చేస్తామని ఐటీడీఏ పీఓ చాహత్ బాజ్‌పాయ్ అన్నారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మంగళవారం స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీఓ చాహత్ బాజ్‌పాయ్ ముఖ్యఅతిథిగా పాల్గొని స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పీఓ మాట్లాడుతూ ఏజెన్సీ పరిధిలో గిరిజనలు అభివృద్ధికై విద్య వైద్యం అభివృద్ధిపై దృష్టి సారించామన్నారు. ఐటీడీఏ పరిధిలో 133 ఆశ్రమ పాఠశాలలోని 30,475 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. గిరి విద్యార్థులు క్రీడల్లో రాణించేందుకు ఆదర్శ క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేసి క్రీడల్లో రాణించేందుకు ప్రత్యేకంగా చొరవ తీసుకోవడం జరుగుతుందన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పీవీటీజీ గ్రామాలలో గిరి పోషణ పథకమును అమలు చేస్తున్నామని, 12,371 మంది గర్భిణీలకు బాలింతలకు ఆరు రకాల పోషకాహార పదార్థాలను ఇక్రిసాట్ సహకారంతోనే వారికి అందించడం జరుగుతుందన్నారు. గిరిజనులు అనారోగ్యం బారిన పడకుండా 32 పీహెచ్సీలు 186 సబ్ సెంటర్లు, 6 సామాజిక ఆరోగ్య కేంద్రాల ద్వారా గిరిజనులకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని అన్నారు. గర్భవతుల సౌకర్యార్థం ఉట్నూర్, జైనూర్, తిర్యాణి, అసిఫాబాద్‌లోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో స్కానింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కిడ్నీ బారిన పడ్డ బాధితులకు ఉట్నూర్ కేంద్రంగా డయాలసిస్‌ను ఏర్పాటు చేసి రోగులకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని, రక్త పరీక్షల నిర్ధారణ కొరకు ఉట్నూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో త్వరలో టీడయాగ్నోటిక్ సెంటర్‌ను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో వివిధ భవనాల నిర్మాణ పనులు రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోని కుంటాల జలపాతం, సప్త గుండాల జలపాతం, ఉట్నూర్ గోండు రాజుల కోటను పర్యటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు నిధులు మంజూరు అయ్యాయని పనులన్నీ వివిధ దశలో ఉన్నాయని పేర్కొన్నారు. అర్హులైన గిరిజనులకు ఐటీడీఏ ద్వారా వివిధ పథకాలలోని స్వయం ఉపాధి పొందేందుకు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. నిరుద్యోగ యువతీ, యువకులకు గ్రూప్-1, 2, 3, 4, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకై శిక్షణ ఇప్పించడం జరిగిందన్నారు. గిరిజనులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు రూ.40 లక్షల రుణంతో యూనిట్లను మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని జీసీసీ ఆధ్వర్యంలో 17 పెట్రోల్ పంపులు ఏర్పాటు చేసేందుకు తగు చర్యలు తీసుకున్నప్పటికీ ఆరు పెట్రోల్ బంకులు స్థాపించి, నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు అధికారులు తగు కార్యాచరణతో అధికారుల సమన్వయంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. అనంతరం గిరిజన విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుంర ఈశ్వరిబాయి, ఉట్నూర్ జెడ్పీటీసీ రాథోడ్ చారులత, ఇతర ప్రజాప్రతినిధులు, ఐటీడీఏ అధికారులు ఉన్నారు. మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. స్థానిక సివిల్ కోర్టులో జడ్జీ దుర్గారాణి, ప్రెస్‌భవన్‌లో అధ్యక్షుడు మల్లేష్, ఎంపీడీఓలో ఎంపీపీ పంద్రా జైవంత్‌రావ్, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ నాగేందర్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అంబేద్కర్ చౌక్‌లో బీఆర్ఎస్ పార్టీ, వినాయక్ చౌక్‌లో కాంగ్రెస్ పార్టీ, బీజేపీ, ప్రజా సంఘాల నాయకులు జాతీయ జెండాలను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. దేశం కోసం ఎందరో మహానుభావుల పోరాటాల వల్ల దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని గుర్తు చేశారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులు మహాత్ముల వేషధారణలతో పలువురు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

ఆదిలాబాద్‌టౌన్: ఎందరో మంది మహనీయుల ప్రాణత్యాగాల ఫలితమే స్వాతంత్ర్య భారతం అని జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఎస్పీ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. సాయుధ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గౌరవ వందనాన్ని పతాకానికి అందిస్తూ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం రావడానికి కారణం ఎందరో మంది మహనీయుల ప్రాణత్యాగమని గుర్తు చేశారు. క్యాంపు కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి సిబ్బందికి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో సీసీ దుర్గం శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్లు టీ.మురళి, నవీన్, కార్తీక్, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై అన్వర్ ఉల్ హక్, అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ రిజర్వ్ సిబ్బంది పాల్గొన్నారు.

భారీ జాతీయ జెండా ఆవిష్కరణ

ఆదిలాబాద్ పట్టణ నడిబొడ్డున 150 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేసిన భారీ జాతీయ జెండావిష్కరణ వేడుకలు అట్టహాసంగా సాగాయి. కార్యక్రమ ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జోగు రామన్న రిమోట్ నొక్కి జాతీయ జెండాను ఆవిష్కరించారు. పట్టణంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ సమీపంలో ఏన్టీటి డేటా బిజినెస్ సొల్యూషన్స్ వారి సౌజన్యంతో భారీ జాతీయ జెండాను ఏర్పాటు చేశారు. 150 అడుగుల ఎత్తులో భారీ స్తంభాన్ని ఏర్పాటు చేసి జెండావిష్కరణ వేడుకలకు సర్వం సిద్ధం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణ సుందరీకరణలో మరో మైలురాయిగా నిలిచిపోనున్న త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకలకు పెద్ద ఎత్తున విద్యార్థులు, ప్రజలు హాజరయ్యారు. కలెక్టర్ రాహుల్ రాజ్, జెడ్పీ చైర్మెన్ జనార్ధన్ రాథోడ్, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో...

ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. పట్టణంలోని ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్‌లో 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రెస్‌క్లబ్ కన్వీనర్ ఏర సుధాకర్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. జెండా వందనం చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అంతకుముందు మహనీయులైన గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అటు జెడ్పీ కార్యాలయం ఎదుట ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్‌క్లబ్‌లోనూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీనియర్ జర్నలిస్టు మహేందర్‌రెడ్డి జాతీయ జెండాను ఎగరేశారు. జెండా వందనం చేసి జనగణమన గీతం పాడారు. భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాలలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, కెమెరామెన్‌లు, ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

సారంగాపూర్ : జోరువానలోను జోష్ తగ్గకుండా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం మండలకేంద్రంతో పాటు ఆయ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మహిపాల్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీలో చైర్‌పర్సన్ ఆశ్రిత శ్రీనివాస్‌రెడ్డి, ప్రాథమిక రైతు సహకార సంఘంలో సొసైటీ చైర్మెన్లు నారాయణరెడ్డి, మాణిక్ రెడ్డిలు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీదేవి, పీహెచ్‌సీలో డాక్టర్. వేదవ్యాస్, ఐకేపీ కార్యాలయాలలో ఏపీఎం మాధురి, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై కృష్ణ సాగర్‌రెడ్డి, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ మారుతి, ఆయ గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసర్పంచ్‌లు, ఆయ ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, యువజన సంఘాల అధ్యక్షులు మువ్వన్నల జెండాను ఆవిష్కరించారు. జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణతో పలువురిని ఆకట్టుకున్నారు.

నిర్మల్ : మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక, ఫాసిస్టు, అప్రజాస్వామిక పరిపాలనపై పోరాటం చేద్దామని ఏఐకేఎస్ రాష్ట్ర కార్యదర్శి నందిరామయ్య అన్నారు. మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అమరవీరుల స్తూపం వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచిన నేటికీ పాలకులు బ్రిటీష్ సామ్రాజ్యవాదులు అనుసరించిన విధానాలనే కొనసాగిస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగ హక్కులు అమలు కావడం లేదని, దేశ ప్రజల పైన పాసిస్ట్ నిర్బంధం అమలవుతున్నదని అన్నారు. అప్రజాస్వామిక పాలన కొనసాగుతున్నదని దుయ్యబట్టారు. రైతాంగంపై, కార్మికులపై, ఆదివాసులపై, మహిళలపై, అణగారిన దళితులపై దౌర్జన్యాలు కొనసాగుతున్నాయని అన్నారు. రైతాంగ ఉద్యమ స్ఫూర్తితో స్వాతంత్ర్య ఫలాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, రాజ్యాంగాన్ని మరింత పరిపుష్టం చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఫాసిస్టు విధానాలు అమలు చేస్తూ, వివిధ వర్గాల మధ్య ఘర్షణలు పెంచి పోషిస్తోందని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్, ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్ఎన్ రెడ్డి, ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే రాజు, ఐఎఫ్టీయూ రాష్ట్ర కార్యదర్శి కే.రాజన్న, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బక్కన్న, రాంలక్ష్మణ్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, ఐఎఫ్టీయూ జిల్లా నాయకులు గంగన్న, గఫూర్, గంగాధర్ పాల్గొన్నారు.





అంబరాన్నంటిన పంద్రాగస్టు సంబరాలు

- త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన జీఎం డి రవిప్రసాద్
- ఆకట్టుకున్న సాంస్కృతి కార్యక్రమాలు
- ఉత్తమ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమం

నవతెలంగాణ-రెబ్బెన

బెల్లంపల్లి ఏరియా గోలేటిలోని జీఎం కార్యాలయం ఆవరణలో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం రవిప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ స్వేచ్ఛ వాయువులను పీల్చుకోవడం కోసం తమ ప్రాణాలను దారపోసిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యతన్నారు. బెల్లంపల్లి ఏరియాలో రెండేండ్లలో ప్రారంభమయ్యే గోలేటి, మాదారం ఉపరితల గనుల ద్వారా బెల్లంపల్లి ఏరియాకు పూర్వవైభవం రానుందని తెలిపారు. అనంతరం సింగరేణి హైస్కూల్ విద్యార్థులు పాఠశాల నుండి జీఎం కార్యాలయం వరకు భారీ త్రివర్ణ పతాకంతో ర్యాలీ నిర్వహించారు. ఉత్తమ కార్మికులను కుటుంబ సమేతంగా సన్మానించి జ్ఞాపిక, బహుమతులను అందజేశారు. సింగరేణి హైస్కూల్ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో టీబీజీకేయస్ ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజ్ శ్రీనివాస్‌రావు, ఎస్ఓటు జీఎం మచ్చగిరి నరేందర్, ఏజీఎం(ఈఅండ్ఎం) తిరుమలరావు, డీజీఎం(సివిల్) సతీష్‌బాబు, పర్సనల్ మేనేజర్ ఐ లక్ష్మణ్‌రావు, గోలేటి సీహెచ్‌పీ డీజీఎం(ఈఅండ్ఎం) జాడె భీంరావు, ఖైరిగూడ మేనేజర్ ప్రవీణ్ పాంటింగ్, ఏఐటీయూసీ నాయకులు ఎస్ తిరుపతి, హెచ్ఎంఎస్ ఉపాధ్యక్షుడు సత్యం రాజాబాబు, ఐఎన్టీయూసీ నాయకులు పేరం శ్రీనివాస్, వివిధ సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు. గోలేటి టౌన్‌షిప్‌లోని సీఐటీయూ కార్యాలయంలో సింగరేణి కాంట్రాక్టు కార్మికులు 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ ఓదెలు జాతీయ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు.



కేసీఆర్ న్యాయం చేయాలంటూ ఫ్లెక్సీలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సీఎం కేసీఆర్ న్యాయం చేయాలంటూ ఫ్లెక్సీలు వెలిశాయి. ప్రధాన కూడలి అయిన కొమురం భీమ్ చౌక్‌లో సీఎం కెసిఆర్ తమకు న్యాయం చేయాలంటూ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. తాము తెలంగాణా బిడ్డలమే అని, విద్యాశాఖ, సమగ్ర శిక్షా ఉద్యోగులను క్రమబద్ధీకరించి, ఉద్యోగ భద్రతతో కూడిన ఎండీఎస్‌ను అమలు చేయలని కోరారు.

జీవో 60 ప్రకారం భగీరథ కార్మికులకు వేతనాలు చెల్లించాలి



నవతెలంగాణ-నార్నూర్

జీఓ నెంబర్ 60 ప్రకారం భగీరథ కార్మికులకు వేతనాలు చెల్లించాలని సోమవారం ఐటిడిఎ కార్యాలయంలో నార్నూర్, గాదిగూడ మండలాల భగీరథ కార్మికులు పిఓ చాహత్ బాజ్‌పాయ్‌కి వినతి పత్రం అందజేశారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల వేతనాలను వెంటనే చెల్లించాలన్నారు. కనీస వేతనం రూ.26వేలతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించాలని కోరారు. 8 గంటల పనిని కల్పించి, ఐడి కార్డులు ఇచ్చి వారాంతపు సెలవులు ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో భగీరథ కార్మికులు మధుకర్, దుత్‌రాజ్, శుభం, గోకుల్ వివిధ మండలాల భగీరథ కార్మికులు పాల్గొన్నారు.

యోగాసనాలతో ఆకట్టుకున్న అక్కాచెల్లెండ్లు



నవతెలంగాణ - రెబ్బెన

బెల్లంపల్లి ఏరియాలో గోలేటి జీఎం కార్యాలయం ఆవరణలో 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా సాంస్కృతి కార్యక్రమాల్లో యోగాసనాలు వేసి ఆకట్టుకున్న అక్కాచెల్లెళ్ల పత్యం హరినిక్రశ్రీ, నిహారిక్రశ్రీని జీఎం డి రవిప్రసాద్ అభినందించారు. అనంతరం వారికి అబహుమతులను అందజేశారు. జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-భీమారం

మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి చెన్నూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భుక్య రాజ్‌కుమార్ నాయక్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ కులవృత్తుల చెక్కులను సోమవారం కలెక్టర్ బదావత్ సంతోష్ పంపిణీ చేయగా గ్రామానికి చెందిన పలువురి లబ్ధిదారులకు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ అందజేశారు. ఈ నేపథ్యంలో లబ్ధిదారులతో కలిసి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ దుర్గం మల్లేష్, పార్టీ విలేజ్ అధ్యక్షులు మైదాం సాయి బాబు, జాడి రాజయ్య, ఆకుల రవి, పళ్ళ మహేష్, కాల్వ బీరయ్య, చెవుల నరేష్, రాజ్ కుమార్, గోదారి ప్రభాకర్ ఎక్స్ ఎంపీటీసీ తిరుపతి, సోదరి మల్లేష్ పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరుకాని కార్యదర్శి



నవతెలంగాణ - రెబ్బెన

మండలంలోని తుంగెడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు కార్యదర్శి రాధిక హాజరు కాలేదు. దీంతో జాతీయ జెండాను సర్పంచ్ డోంగ్రి పెంటయ్య ఆవిష్కరించారు. గతేడాది కూడా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సెక్రటరీ రాలేదని సర్పంచ్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు రాకుండా ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రాధికపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను సర్పంచ్ కోరారు.

ఆసిఫాబాద్‌లో భారీ జాతీయ జెండాతో ర్యాలీ



నవతెలంగాణ-ఆసిఫాబాద్

యువజన సంఘాల ఆధ్వర్యంలో జాతీయ భావం ఉట్టిపడేలా జిల్లా కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా మంగళవారం 160 అడుగుల పొడవు గల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. పెద్ద మొత్తంలో పట్టణ ప్రజలు ర్యాలీలో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. కుమురం భీం చౌక్ నుండి ప్రారంభమైన ర్యాలీ గాంధీ చౌక్, వివేకానందచౌక్, అంబేద్కర్ చౌక్ మీదుగా సాగింది.

నస్పూర్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా సేవా అధ్యక్షురాలు రాధాకుమారి సంజీవరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జీఎం జెండా ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించడానికి ఎంతో మంది మహోన్నత వ్యక్తుల కృషి ఉందన్నారు. వారందరినీ ఈ రోజు స్మరించుకోవడం మన అందరి అదృష్టమని తెలిపారు. ఉద్యోగులందరూ సంస్థ అభివృద్ధిలో పాలుపంచుకోవాలన్నారు. వేడుకలలో వివిధ గనులు, విభాగాల నుండి ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన ఉద్యోగులను, ఉత్తమ ప్రతిభ కనబరిచిన సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల సింగరేణి హై స్కూల్ విద్యార్థులను, అలాగే 17 సంవత్సరాలు భారత సైన్యంలో తమ అమూల్యమైన సేవలను అందించిన మేనేజర్ భాస్కర్‌ను ఘనంగా సన్మానించారు.

హర్ ఘర్ తిరంగాను విస్మరించిన సింగరేణి యాజమాన్యం

నవతెలంగాణ-రెబ్బెన

హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో పనిచేసే అన్ని సంస్థలకు పిలుపునిచ్చింది కానీ వాటిని ఏమీ పట్టించుకోని సింగరేణి యాజమాన్యం ఆ కార్యక్రమాన్ని విస్మరించింది. బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి టౌన్‌షిప్‌లో నివసించే అధికారుల క్వార్టర్లలో, సింగరేణి కార్మికులు నివసించే ఎగ్జీ క్వార్టర్లలో జాతీయ జెండాలను అందించలేదు. దీంతో గోలేటి టౌన్‌షిప్‌లో కార్మికులు నివసించే కాలనీలో జాతీయ జెండాలు కనిపించలేదు. సింగరేణి యాజమాన్యం కేంద్ర ప్రభుత్వం ఆదేశాలను విస్మరించిందా లేక ఇంకేమైనా కారణం ఉందా అని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

ఈత కోసం వెళ్లి బావిలో పడి బాలుడి మృతి



నవతెలంగాణ-సిరికొండ

సరదాగా మిత్రులతో కలిసి ఈతకు వెళ్లి బావిలో పడి బాలుడు మృతి చెందిన ఘటన మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని పొన్న గ్రామానికి చెందిన బాలుడు కేంద్రే విశాల్ ఇచ్చోడలోని ఓ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాఠశాలకు సెలవు దినం కావడంతో స్నేహితులతో కలిసి గ్రామ సమీపంలోని ఓ చేనులో ఉన్న బావిలో ఈతకు వెళ్లారు. స్నానం చేస్తుండగా నీళ్లలో మునిగిపోయాడు. ఎస్ఐ శ్రీకాంత్‌ను సంప్రదించగా పూర్తి వివరాలు తెలియాల్సి ఉందన్నారు.

మంచిర్యాల సమగ్రాభివృద్ధికి కృషి

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బాల్క సుమన్
- ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు





నవతెలంగాణ-నస్పూర్

స్వరాష్ట్రంలో మంచిర్యాల జిల్లా సంగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన వేడుకలు అంబరాన్నంటాయి. జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అధ్యక్షతన నిర్వహించిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్లు బి.రాహుల్, మోతిలాల్, జిల్లా పరిషత్ చైర్మన్ నల్లాల భాగ్యలక్ష్మి, మంచిర్యాల, బెల్లంపల్లి నియోజకవర్గాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, దుర్గం చిన్నయ్యలు హాజరయ్యారు. ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లాలో ప్రభుత్వ శాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. స్వాతంత్ర ఉద్యమంలో పోరాడిన స్వాతంత్ర సమరయోధులను ఈ సందర్భంగా సత్కరించారు. సంక్షేమశాఖల ఆధ్వర్యంలో ఆయా శాఖల పరిధిలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై వివరిస్తూ శకటాల ప్రదర్శన నిర్వహించారు. జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులచే జాతీయ భావం పెంపొందేల నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆలపించిన గీతం ఆ ప ా ు త ు ం ల న ం అలరించాయి. విధి నిర్వహణలో అహర్నిశలు శ్రమించి ఉత్తమ సేవలు అందించిన వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ వివిధ విభాగాలు, పోలీసు శాఖ అధికారులు, సిబ్బందితో పాటు సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో జిల్లా విద్యార్థులు ఆవిష్కరణలు మోటారుతో నడిచే సైకిల్, ప్రాజెక్టర్లను పరిశీలించారు. అటవీ, సంక్షేమం, వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక, మత్స్య, మహిళ, శిశ, వయోవద్ధుల, దివ్యాంగుల, గ్రామీణాభివద్ధి, విద్య, ఆబ్కారీ, పోలీసు శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. మంచిర్యాల జిల్లాలోని పాత మంచిర్యాలకు చెందిన స్వతంత్ర సమరయోధుడైన రేగళ్ల లక్ష్మణ్ ను ఘనంగా సన్మానించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.30 కోట్ల చెక్కును అందజేశారు. అంతకు ముందు నస్పూర్‌లోని సమీకృత కలెక్టరేట్‌లో ఉదయం 9.30 గంటలకు కలెక్టర్ బదావత్ సంతోష్ జాతీయ జెండాను అవిష్కరించారు.







ఉత్తమ సేవలకు పురస్కారాలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలో నిర్వహించిన 77వ స్వాతంత్ర్య వేడుకల్లో జిల్లాలోని వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ సుంకరి రాజు ప్రశంసా పంత్రాలను అందజేశారు. జిల్లా ఉన్నతాధికారులు సీడీపీఓ రవీందర్, డీర్డీఓ సురేందర్, పంచాయతీరాజ్ ఈఈ రామ్మోహన్‌రావు, జిల్లా కో-ఆపరేటివ్ ఆడిట్ అధికారి మహమ్మద్ రబ్బాని, జిల్లా మత్స్యశాఖ అధికారి విజయ్ కుమార్, ఆర్డీఓ రాజేశ్వర్‌లు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. రెవెన్యూ శాఖలో రఫత్ హుస్సేన్, మృత్యుంజయ, రహమ్మత్ అలీ, సుమతి, సలీం, అనిల్, పోతన్న రమేష్, హరీష్, జావిద్, బలిరాం, ధనలక్ష్మి, కార్తీక్, రహీముద్దీన్, పోచయ్య, ఊర్మిళ, సంధ్యారాణి, శ్రీపాల్ రెడ్డి, బక్కయ్య, మూబీనుద్దీన్, ప్రవీణ్, దేవాజీలు ఉండగా, పోలీస్ శాఖలో ఏఎస్పీ అచ్చేశ్వరరావు, సీఐలు నాగరాజ్, రాణా ప్రతాప్, ఎస్సైలు రాజేశ్వర్, సోనియా, ఓదేలు, లవన్‌తో పాటు మరో 11 మంది అవార్డు పొందారు. వ్యవసాయ శాఖలో రెహమాన్, సుస్మిత, వినోద, రోహిణీ, ప్లానింగ్ విభాగంలో సాయికుమార్, విజయ్ కుమార్, ఆర్డీసీలో పీఎస్.నారాయణ, ఎస్.నారాయణ, ఉపాధి కల్పన శాఖలో భాను, వెంకటరమణ, వైద్య శాఖలో శైలు, వినయ్, నవత, అనిల్, ప్రమీల, మోబిన్, రాజు, వర్ధన్, సతీష్, లలిత, బేబీ వేణు, సూర్యనారాయణ, జ్ఞానేశ్వరి, సరోజ, ఫ్లోరెన్స్, మైనారిటీ శాఖలో హైదర్‌ఖాన్, జబ్బర్, గ్రామీణ అభివృద్ధి శాఖలో, పూర్ణిమ, వెంకటరమణ, సాయి, ధర్మ, యాదగిరి, మాణిక్ రావు, సురేందర్, అహ్మద్, రాకేష్, జిల్లా పరిషత్ విభాగంలో సోహైల్, శశికళ, నవీన్ నవీన్ రెడ్డి, ముత్తన్న ట్రెజరీ విభాగంలో హబీబ్, పృథ్వీరాజ్, అనిత, అటవీ శాఖలో కృష్ణ, రవీందర్, హార్టికల్చర్ విభాగంలో ఇరిగేషన్ విభాగంలో షేక్ మదీనా రవీందర్, ఎంఈఓ విభాగంలో మధుకర్, ఎంఆర్సీలో సంతోష్, మున్సిపాలిటీలో రఫిక్, మోతీరామ్, ప్రనిల్, శంకర్, బాపు, శంకర్, సంస్థ విభాగంలో శ్రీనివాస్, సరస్వతి పంచాయతీరాజ్ విభాగంలో కృష్ణారావు, వెంకటి, కష్ణ, గౌరీశంకర్, మజీద్, వంశీకృష్ణ, వెంకట్రావు విజయ్, వంశీ, రాహుల్, గంగాధర్, ధర్మయ్య రాజేశ్వరి, అర్జున్, శ్రీకాంత్, నరేష్, మౌనిక, ప్రశాంత్, మధుకర్, రోజా, శంకర్, ఆర్అండ్‌బీ శాఖలో కిరణ్, సునీల్, ఎస్సీ సంక్షేమ శాఖలో అశోక్, అర్చన, శ్రీకాంత్, రమేష్, ట్రాన్స్ పోర్ట్ విభాగంలో వినీల్, ఉమామహేశ్వర్, గిరిజన సంక్షేమ శాఖలో విద్యాసాగర్ నాగార్జున, వచల భాయ్, భగవత్ రావు, విద్యుత్ శాఖలో లక్ష్మీనారాయణ శ్రావణ్ కుమార్ రాజశేఖర్, ప్రదీప్, మహిళా శిశు సంక్షేమ శాఖలో సురేందర్, గోపాలకృష్ణ, మత్స్య శాఖ ఆధ్వర్యంలో 23 మంది గజ ఈతగాళ్లకు అవార్డులు అందజేశారు. బీసీ వెల్ఫేర్ విభాగంలో తిరుపతి, లక్ష్మి ఆయుష్ విభాగంలో నాగరాజ్, శ్రీనివాస్, కార్మిక శాఖలో అబ్దుల్ ఖలీక్, మిషన్ భగీరథలో రాకేష్, సర్వే విభాగంలో జయరాం, టిబిబిలో అజయ్ కుమార్, యునానిలో హేమాజీరావు, వెటర్నరీ విభాగంలో మురళీకృష్ణ, బ్యాంకు విభాగంలో అశోక్ కుమార్, సమాచార శాఖలో పాషాఖాన్‌లు అవార్డులు అందుకున్నారు.



ఏఎస్పీ అచ్చేశ్వర్‌రావు | బక్కయ్య దహెగాం డీటీ | చెన్నకేశవులు(హెచ్ఎస్ఓ) | ధనలక్ష్మి సీ.అసిస్టెంట్ | గౌతమ్ రాజ్ (ఈడీఎం) | హరీష్

జబ్బార్ (ప్రిన్సిపాల్) | జావిద్ (కలెక్టరేట్) | కిషన్ (డీఈ పీఆర్) | కృష్ణ (డీఈఈ పీఆర్) | మహేష్ జూ. అసిస్టెంట్ | మురళీ కృష్ణ (వెటర్నరీ)

నాగరాజ్ (సీఐ కాగజ్‌నగర్) | నారాయణ (కండెక్టర్) | నారాయణ (డ్రైవర్) | పాషా (డీపీఆర్ఓ ఆఫీస్) | పోచయ్య (డీటీ ఆసిఫాబాద్) | పృథ్వి (డీటీఓ ఆఫీస్)

రఫత్ హుస్సేన్(కలెక్టరేట్) | రహీమొద్దీన్(తహసీల్దార్) | రాజేశ్వర్(ఆర్డీఓ) | రాజేశ్వర్ (ఎస్సై) | రాంమోహన్ (ఈఈ పీఆర్) | రాణప్రతాప్ (సీఐ)

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

- వివిధ శాఖల స్టాళ్ళ ప్రదర్శన



నవతెలంగాణ-ఆసిఫాబాద్

కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమం ప్రారంభానికి ముందు సాంస్కృతిక సారధి బృందం ఆలపించిన దేశ భక్తి గీతాలు పలువురిని అలరించాయి.

ఉత్తేజ పరిచిన విద్యార్థుల నృత్యాలు

జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని ఉత్తేజపరిచాయి. ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు, రెబ్బెన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు, జనకాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు, సెయింట్ మేరీ పాఠశాల విద్యార్థులు, ఆసిఫాబాద్ కస్తూర్బా గాంధీ విద్యార్థినులు, పీటీజీ బాలుర పాఠశాల విద్యార్థులు, ఏహెచ్ఎస్ పోస్ట్ మెట్రిక్ హాస్టల్ విద్యార్థులు వివిధ దేశభక్తి గీతాలపై నృత్యాలు చేశారు. 8 దేశభక్తి గీతాలపై విద్యార్థులు నృత్యాలు చేయగా అందులో కొన్నింటికి స్థానిక యువకుడు చిరంజీవి నృత్య దర్శకుడుగా వ్యవహరించి, విద్యార్థులకు మంచి శిక్షణ ఇచ్చినందుకు పలువురు ఆయనను అభినందించారు. భరతమాత వేషధారణలో చిన్నారులు పలువురుని ఆకట్టుకున్నారు.





వివిధ శాఖల ఆధ్వర్యంలో స్టాళ్ళ ఏర్పాటు

వివిధ శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివద్ధి పనులను కనులకు కట్టినట్లు తెలిపేలా ఆయా శాఖల అధికారులు కలెక్టరేట్ ఆవరణలో స్టాల్స్ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథి సుంకరి రాజు నాయకులు, అధికారులతో కలిసి స్టాల్స్ పరిశీలించి, వస్తువుల తయారీ వివరాలు, శాఖ పనితీరు విధానం అడిగి తెలుసుకున్నారు. కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన 11 స్టాళ్లలో పాఠశాల విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, ఉద్యానవన పట్టు పరిశ్రమలు శాఖ, మైనారిటీ సంక్షేమ శాఖ, ఎస్సీ సంక్షేమ శాఖ, బీసీ సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, గ్రామీణ అభివృద్ధి సంస్థ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో విజయ డైరీ ఉత్పత్తులు, బ్యాంకింగ్ సేవలు తెలిపే విధంగా ఎస్‌బీఐ వారు స్టాళ్ల ఏర్పాటు చేశారు.

మహిళా సంఘాలకు ఆస్తుల పంపిణీ

స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా సమాఖ్య పరిధిలో 345 మహిళ స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం తరఫున రూ.15.20 కోట్లకు సంబంధించిన చెక్కులను ప్రభుత్వ విప్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీడి శ్రీనివాస్, డిపిఎంలు యాదగిరి పాల్గొన్నారు

ఘనంగా పంద్రాగస్టు వేడుకలు



నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్‌లో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాలు, వివిధ కూడళ్ల వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించారు. స్థానిక గాంధీ చౌక్‌తో పాటు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్, సర్‌సిల్క్ చౌరస్తాలో సిర్పూరు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, బీఎస్పీ కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, ప్రజా కార్యాలయంలో బీజేపీ నాయకులు, మాజీ కౌన్సిలర్ ఈర్ల విశ్వేశ్వర్‌రావు, పాల్వాయి హరీష్‌బాబు నివాసంలో మాజీ కౌన్సిలర్ మోనీ, నౌగాంబస్తీలో పాల్వాయి హరీష్‌బాబు, మార్కెట్ కమిటీ కార్యాలయంలో జడ్పీ వైస్ ఛైర్మన్ కోనేరు కృష్ణారావు, రాజీవ్‌చౌక్‌లో కాంగ్రెస్ నాయకులు కోరళ్ల కృష్ణారెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో వైస్ ఛైర్మన్ గిరీష్‌కుమార్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీపాల్‌రెడ్డి, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ కరుణాకర్, టౌన్ పోలీసుస్టేషన్‌లో సీఐ బుద్దె స్వామి, ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ మంగమ్మ, సీనియర్ సిటిజన్స్ అసోషియేషన్ కార్యాలయంలో అసోషియేషన్ రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ, ఎన్టీఆర్ చౌక్‌లో ఎంఐఎం కార్యదర్శి అబ్దుల్ ముబీన్, రిటైర్డ్ ఎంప్లాయిస్ కార్యాలయంలో అధ్యక్షులు జయదేవ్ అబ్రహం జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

జవహర్ నవోదయలో అలరించిన వేడుకలు

స్థానిక జవహర్ నవోదయ విద్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అలరించాయి. దీనికి ముఖ్య అతిథిగా బీజేపీ నాయకులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు హాజరు కాగా, అతనికి ఎన్‌సీసీ క్యాడేట్లు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా పాల్వాయి హరీష్‌బాబు మాట్లాడుతూ ప్రస్తుతం ఉమ్మడి జిల్లాకు ఒకే ఒక నవోదయ విద్యాలయం ఉందని, త్వరలోనే కొత జిల్లాల వారీగా నవోదయ విద్యాలయాలు మంజూరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి చక్రపాణితో పాటు విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

రెబ్బెన : బెల్లంపల్లి ఏరియా గోలేటిలోని టీబీజీకేయస్ యూనియన్ కార్యాలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బెల్లంపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ మల్రాజ్ శ్రీనివాస్‌రావు జాతీయ జెండాను ఎగరవేశారు. సింగరేణి ఉద్యోగులకు టీబీజీకేయస్ కార్యకర్తలకు ఆయన 77వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీబీజీకేయస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భీమిని : మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామ గ్రామపంచాయతీలో 77 స్వతంత్ర వేడుకలను అధికారులు నాయకులు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బికర్ణదాస్ పోలీసుస్టేషన్‌లో ఎస్సై మహేందర్, ఎంపీడీఓ కార్యకాయంలో ఎంపీపీ రాజేశ్వరి అగ్రికల్చరల్ కార్యాలయంలో ఏఓ విజయ్ పీఏసీఎస్‌లో ఛైర్మెన్ నారాయణ గ్రంథాలయంలో రామారావు జాతీయ జెండాను ఎగువేశారు.

ఎగిరిన మువ్వన్నెల జెండా


ఆదిలాబాద్ రూరల్


ఆదిలాబాద్ టౌన్


ఆదిలాబాద్ టౌన్


లక్ష్మణచాంద


ఆదిలాబాద్ రూరల్


ఆదిలాబాద్ టౌన్


ఆదిలాబాద్ టౌన్


ఆదిలాబాద్ టౌన్


ఆదిలాబాద్ టౌన్


భైంసా


బాసర


జైనథ్

ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు



















